Reg. No. 1118.

విడిప్రతిక ఒకఅణా.

# ఆంధ్రపత్రిక

316208

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 24-8-1944 No 116

"స్టార్ రంగూన్ డైమండ్లు"
ఇతర డైమండ్లకంటె మేలైనవి.
ఏ. సుబ్బరాయులుచెట్టి,
షరాఫ్ మర్చంట్.
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
షరాపు లందరివద్ద దొరకును.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్సు.
ప్యాక్టరి మధురరోడ్డు తిరుచినాపల్లి
కార్యాలయము 128. పెద్దబజారు తిరుచినాపల్లి.
చంద్రా క్వాలిటి వజ్రములు
ఆభరణములకు పనికి వచ్చినవి
నమ్మకమైన నీకు లాట్టు
అన్నివూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును
మోతి R. శ్రీరాములు శెట్టి, M.S. కృష్ణమూర్తి శెట్టి, భాగస్వాములు, N. ఆదినారాయణ శెట్టి, N. రంగరాజులు నాయుడు.

## జాసీ సోవియట్ వశమైనది

### రుమేనియాలో రష్యన్‌సేనల విజృంభణ

మాస్కో, ఆగస్టు 22: ఎర్రసైన్యం రుమేనియాలో ప్రచండముగా విజృంభించి జాసీ అను పట్టణమును ఆక్రమించుకొన్నదని మాస్కోప్రకటన దెలుపుచున్నది. విశేష ఆయుధసామగ్రులు, టాంకుల సహాయ్యంతో యూక్రేనియారంగంలోని ఎర్రసైన్యం, జాసీకి పశ్చిమోత్తరంగా బలమైన జర్మన్ రక్షణలను విచ్ఛేదమొనర్చి మూడురోజుల పోరాటంలో జాసీటార్గు-ప్రమాస్, ఉంఘేని అను స్థలములను ఆక్రమించెను.

ఈ జాసీపట్టణం రుమేనియాలోని పెద్ద పట్టణాలలో ఒకటైయున్నది. అది ప్రుత్ నదికి 10 మైళ్ల పశ్చిమాన కాంస్టెంజా అను ముఖ్యమైన నల్లసముద్రంలోకు పోయే రైలుమార్గంలో కలదు. టర్గూప్రుమాస్ జాసీకి 30 మైళ్లు పడమటగాను ఉఘేని అను స్థలము ఆ పట్టణం తూర్పున 10 మైళ్ల ప్రుత్ నదిమీదను యున్నవి.

జాసీలో 13 వేల జర్మనులు చంపబడిరనియు 17 వేల మంది జర్మనులు రుమేనియనులు ఖైదీలుగా దొరికిరనియు ఒక ప్రకటన దెలుపుచున్నది

### జర్మన్ ప్రకటన

జాసీ పట్టణమును జర్మనులు ఖాళీచేసినట్లు జర్మను వార్తాసంఘ సైనికవిలేఖరి కలనల్ ఎర్నెస్టు వాన్ హామర్ గారు వెల్లడించారు. జాసీ పట్టణాన్ని సోవియటువారలు యిరువైపులా పక్కవాటుగా దాటివిల్లిన కారణమున అచ్చటి సైనిక లక్ష్యాలన్నిటిని జర్మనులు ధ్వంసంచేసి పట్టణమునే వదిలేశారు.

టిరాస్‌పోల్ నైరుతిగా ప్రుత్, నెరత్ నదుల మధ్య బలమైన రష్యన్ సేనలతో జర్మన్, రుమేనియన్ సేనలు భీకరముగా పోరాడుచున్నవి. మీలెల్ నైరుతిగా కూడా తీవ్రపోరాటాలు జరుగుచున్నది

స్కావు తటాకం పశ్చిమాన రష్యనులు ఏర్పాట్లలో భేదించుకొని రాగలిగిరో ఆ ప్రదేశములందు భీకరయుద్ధం యింకా సాగుచున్నది.

### బెడర్ వద్ద రష్యన్ విజృంభణ

మూడవ యుక్రేయిన్ రంగంయొక్క రష్యను బలాలు బెడర్ దక్షిణాన పెద్ద పెట్టున విజృంభించి మూడు రోజుల పోరాటంలో 70 కి.లో మీటర్ దూరము రక్షకు శత్రు శ్రేణిలోకి చొచ్చుకొనిపోయి కాసాని, టారాటినో అను గ్రామాలను, 150 పైగా జనావాసములను పట్టుకొన్నవి.

ప్లాటిన్ గ్రామం తరువాత తూర్పు రంగం యుద్ధంలో అత్యంత ఉగ్రమైన సంఘర్షణ బాల్టిక్ రంగానయిన్నదు జరుగుచున్నది దాదాపు 2½ లక్షల జర్మను సైన్యం విశేష ఆయుధసామగ్రులతో తాత్కాలికముగానైనా రష్యనులకు పైచేయి అగుటకు ప్రబల ప్రయత్నము చేస్తున్నది ఆక్కడికి దక్షిణాన వార్సాను చుట్టుముట్టుటకు యిరువైపులా విజృంభిస్తున్న సోవియటు బలాలు 30 మైళ్ల దూరమున మాత్రమే నున్నవి.

### మిటావువద్ద రష్యనులు కొంత ప్రదేశం వదలవలసి వచ్చెను

విస్తులా నదీప్రాంతన రాడంనుండి 35 మైళ్ల దూరములో కార్జిమెరెజ్ అను ప్రదేశమున రష్యనులు మూడవచోట అగ్రస్థావరం ఏర్పరుచుకో గల్గినని జర్మన్ వార్తాసంఘం యీదినం ప్రకటించెను.

రీగా, వార్సాలమధ్య 360 మైళ్ల విస్తీర్ణం గల యుద్ధరంగంలో యిరువైపులా చివరిప్రదేశములందు తీవ్ర పోరాటములు యీ వాళ చెలరేగుచున్నవి. జర్మనులు విశేషస్థానాలకు పాలగుచున్నప్పటికీ అనేక టాంకులకు యుద్ధరంగానికి ఉరికిస్తున్నారు. బాల్టిక్ యుద్ధంలో విజయం సాధించాలని వారు తమ సర్వస్వము ఒడ్డుచున్నారు. ఇప్పట వారికి పరాజయం సంభవిస్తే జర్మనులకు గొప్ప ముప్పు వాటిల్లును. రీగాకు 75 మైళ్ల దూరమున సైరుతిలో సియాలైవద్ద అనేక ఉగ్రమైన తిరుగుబాడులు సాగించిన జర్మనులు యిరుకు లాట్వియాపట్టణమను మిటావువద్దకూడా భీకరమగు దాడులు సాగిస్తున్నారు. జర్మనులు యీ దెబ్బతో ఉత్తరానగల తమ యితర బలాలతో సంధించగలుగుదురా యనే విషయం యిపుడు తేలిపోవును. మిటావుపట్టణం చుట్టూ అనేక గ్రామాలను రష్యనులు యిరుకు వదలకలిపివచ్చినప్పటికిని రష్యనుశ్రేణి విచ్ఛేదం కాకుండా నిలువగలుగునని ఎంచవచ్చును. టుకుసు అను స్థలమును కూడా రష్యనులు వదిలిపెట్టారు.

తూర్పుప్రష్యా నేలపై రష్యన్ పహారాదళాలు కాలుపెట్టి వ్యవహరిస్తున్నట్లు యీ దినం మాస్కో రేడియోప్రకటించెను

### సైనికుల ఆహారానికి సీమకుందేళ్లదిగుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 22 : సైనికులను ఆహారం కోసరం బ్రిటిష్ సామ్రాజ్యంలోని ఇతర దేశాలనుండి పదివేల సీమ కుందేళ్లను దిగుమతి చేయనున్నారు. ఇందు హెచ్చుభాగం ఆస్ట్రేలియా నుంచీ, కొద్దిభాగం బ్రిటన్‌నుంచీవస్తవి.

ప్రప్రథమంగా ఆడ, మొగ కుందేళ్లను విమానంమీద ఇండియాకుతెప్పించి, భారతదేశం అంతటా కుందేళ్ల పెంపకం పరిశ్రమను ప్రారంభిస్తారట. "ప్రస్తుతం సైనికుల ఆవసరాలకు సరిపడ్డ కుందేళ్లను భారతదేశం సప్లయి చేయలేకుండా వుంది. ఇప్పటి ఈ ఏర్పాటు యుద్ధానంతరం ఒక బ్రహ్మాండమైనపరిశ్రమగా తయారుకావచ్చు" అని ఒక సైనికోద్యోగి ప్రకటిస్తున్నారు. సైనికుల ఆహారం కొరకు పందులను కూడా దిగుమతి చేస్తున్నారనీ మొదటిమంద అప్పుడే భారతదేశంలో దిగిందనీ కూడా తెలుస్తోంది.

## అంతర్జాతీయ ఆర్థిక మహాసభ

### భారత ప్రతినిధుల ఆశాభంగం

కరాచి, ఆగస్టు 21 : అంతర్జాతీయ ఆర్థికమహాసభకు భారతదేశపు ప్రతినిధులుగ వెళ్లిన సర్ ఆర్. కె. షణ్ముగం శెట్టి, ఎ. డి. శ్రాఫ్ గార్లు నేటిదినం భారతదేశానికి తిరిగివచ్చిరి.

మహాసభ నిర్ణయాలు గూర్చి ఆసోసియేటెడ్ ప్రస్సు ప్రతినిధి ప్రశ్నింపవారికి వారి అభిప్రాయములు తెలిపిరి:

స్టర్లింగు నిలవలు, ఆర్థికనిధి పరిపాలనా సంఘమునందు భారతదేశమునకు ప్రాతినిధ్యము మున్నగు విషయములగూర్చి జరిగిన చర్చలు, గావింపబడినతీర్మానములు మాకు గొప్ప ఆశాభంగం కలుగజేసినవి ఈ సందర్భంలో భారతదేశం అవలంబింపవలసిన విధానాన్ని గూర్చి ఆలోచించుట అవసరము. ఈ విషయమై మీ అభిప్రాయాలను వివరిస్తూ మేము త్వరలో ఒక ప్రకటన గావించెదము. మహాసభలో భారతదేశసమస్యా విషయమున భారత ప్రతినిధివర్గపు నాయకుడు సర్ జెరెమియా సుమెంగారు అన్ని సందర్భాలలోను భారతీయుల అభిప్రాయములను స్పష్టముగ ప్రకటించుటకు మాకు పూర్తి అవకాశమొసగిరి. మా నుద్దేశములో ఏ విషయమునందును మాకు భేదములు లేకుండెను.

## సామ్రాజ్య కాంక్ష

### 'వెస్ట్‌ఇండీస్'పై అమెరికా దృష్టి

### మిత్రరాజ్యాలవారిలో విభేదాలు?

లండను, ఆగస్టు 22 : యుద్ధము సమాప్తమగు సమయము యిప్పుడు కనుమాపు మేరలో నుండుటచేత లోతుగా పాతుకొనిపోయిన విభేదములును, వివాదములును పైకి వచ్చుచున్నవి. పోలెండువిషయమై బ్రిటను రష్యాలకు గల విభేదములు తీవ్రరూపము దాల్చినవను విషయము యిప్పుడు అందరికి తెలిసియే యున్నది కమ్యూనిస్టుగు మార్షల్ టెబోకును చర్చిలు సంరక్షకత్వములో నున్న పీటర్ రాజుకును తీవ్రభేదాభిప్రాయము లుదయించుటచేత జుగాస్లావ్ రాజకీయపక్షాల కింకను ఐకమత్యము కుదురలేదు.

### అమెరికా కోర్కెలు

వెస్టిండీసునందలి బర్మూడాసు, మున్నగు ద్వీపములు నన్నిటిని తమ కివ్వవలసినదని అమెరికా సంయుక్త రాష్ట్రములవారు బ్రిటనును కోరనారంభించియున్నారు. పశ్చిమార్ధగోళ రక్షణమున కత్యవసరమైన స్థావరములనుటచే నవి యికముందు అమెరికాక్రింద నుండవలెనని వారనుచున్నారు. ఇతియగాక యుద్ధములో విజయము కలుగుటకు బ్రిటనుకంటె తాము యెక్కువ తోడ్పడిరని వారు వాదించుచున్నారు.

బ్రిటిష్ టోరీల పత్రికయగు సండే టైమ్సు అమెరికనులకు ఈ క్రింది సమాధాన మొసగుచున్నది: తప్పనిసరి యగుటచే మనము కలిసి పోరాడుచున్నాము. మనము గలిసి పోరాడుటకు మరెట్టి కారణమూ లేదు. ఈ యిరువురు మిత్రులమధ్య ప్రేమయున్నటు కనబడదు. ఎంతమంది ప్రాణములు గోల్పోయిరో నిర్ణయింపవీలు లేదు. రొక్కమును, సరుకులను, ఎరకములను లెక్కగట్టవీలు లేదు. ఉభయులకు ఋణములు కలవు ఈ ఋణములలో విస్తారభాగమును లెక్కగట్టవీలులేదు'

ఈ యుద్ధములో చేసినసేవకు తమకు తగిన వాటా లభింపవలెనని అమెరికా నమ్ముచున్నదనియు, ఇదివరకు మాదిరిగా ఈ వాటాను ఎగబెట్టుటకు అమెరికా ఎన్నటికిని అంగీకరింపదనియు లండను నదలి అమెరికను ప్రముఖులతో సంభాషింపగా తెలియవచ్చినది. (ఒ. ప్ర. వి.)

## టులాన్‌పై చక్రబంధం

### నగరంలో జర్మన్‌సేనల తీవ్రప్రతిఘటన

లండన్, ఆగస్టు 22 : టులాన్‌పై చక్రబంధాన్ని ఫ్రెంచిసేనలు పూర్తిచేసినవనీ, నగర ఉత్తర పొలిమేరలో ప్రవేశించినవనీ మెడిటరేనియన్ రంగంలోని మిత్ర కార్యాలయ ప్రకటన. అమెరికను సేనలు ఉత్తరదిశగా క్రమేపీ పురోగమనం సాగిస్తూనే వున్నవి.

టులాన్ నగరంలోనూ, హైయర్స్ ప్రాంతంలోనూ జర్మన్ సేనలు పటుతర ప్రతిఘటనే సాగిస్తున్నది.

### బార్డియోపై ముట్టడి

అమెరికన్, ఫ్రెంచిసేనలు బార్డియో పట్టణంపై ముట్టడి సాగిస్తున్నవని ఫ్రాంకో ఫ్రెంచ్ పరిహద్దునుంచి వచ్చిన అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ వార్త తెలుపుతున్నది.

మిత్రసేనలు 22 వ తేదీ మధ్యాహ్నం బార్డియో పరిసరాలలో కలుసుకొని వెంటనే ఎడాపెడాదాడికి ఉపక్రమించినవని

హైయర్స్‌లో ఫ్రెంచిసేనలు ప్రవేశించినవని ఆల్జీర్స్ రేడియో ప్రకటన. హైయర్స్ పట్టణం టులాన్ నగరానికి దాదాపు 10 మైళ్లు తూర్పుగా బోర్గ్‌నస్ టులాన్ రైలుమార్గంపై వున్నది.

కోస్తాలోవున్న ఎయిక్స్-ఎన్-ప్రావెన్సులో అమెరికను సేనలు ప్రవేశించినవి. ఉత్తరదిశనవున్న గ్రాంబోయస్, మనోస్క్ పట్టణాలను డ్యూరాన్సునదిని దాటిన మిత్రసేనలు చేసినవి.

### 2000 చదరపు మైళ్లు

దక్షిణ ఫ్రాన్సులో మిత్రసేనల బ్రిడ్జిహెడ్ దాదాపు 60 మైళ్ల లోతులో విస్తరించింది. డ్రాగ్విగ్నాన్‌కు ఉత్తరంగా చాలా పట్టనాలు మిత్రవశమైనవి. ప్రస్తుతం బ్రిడ్జిహెడ్ విస్తీర్ణం 2000 చదరపు మైళ్లను మించివుంటుంది.

### జర్మన్ ప్రకటన

ఫ్రెంచి దక్షిణకోస్తాలో తిరోగమిస్తున్న జర్మన్ సేనలను మిత్రసేనలు పశ్చిమదిశగా వెన్నాడి తరుముతున్నవనీ, టులాన్‌కోసం తీవ్ర యుద్ధం సాగుతున్నదనీ ఎయిక్స్‌నద్దను, డ్యూరెన్స్ లోయలోనూ మిత్రసేనలను తమసేనలు తరిమివేసినాయనీ జర్మన్ ప్రకటన తెలుపుచున్నది.

మిత్ర అగ్రదళాలు మార్సెలీకి మూడుమైళ్ల దూరంలో వున్నవనీ, టులాన్ వద్ద ఉత్తర పశ్చిమ పరిసరాలలో ఫ్రెంచిసేనలు తమ స్థానాలను బలపరుచుకుంటున్నవనీ, నగరం పూర్తిగా మిత్రవశం కాలేదనీ రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు. ఎయిక్స్ ప్రావెన్స్‌ను పట్టుకున్న మిత్రసేనలు 8 మైళ్లు పురోగమించి వెంటా

2 వ పేజీ చూడుడు

## బొంబాయిలో కాక్సార్లు

ఏ విధంగానైనా గాంధి జిన్నా సంభాషణలు జయప్రదంగా కొనసాగవలెనని దృఢసంకల్పం గావించుకొనిన మూడువేల మంది కాక్సార్లు బొంబాయినగరంలో తమ నాయకుని రాకకై వేచియున్నారు. కాక్సార్ల నాయకుడు అల్లాను మష్రూకి గారు గాంధి జిన్నా సమావేశం జరుగునాటికి బొంబాయి చేరగలడనియు, ఉభయనాయకులను సందర్శించి ఏవిధంగానైనా ఏకాభిప్రాయం కుదుర్చుకోవలెనని వినయంగాను గంభీరంగాను వారికి విజ్ఞప్తి గావించెదరని తెలియుచున్నది. ఏకాభిప్రాయంకుదురువరకును గాంధి జిన్నాలను ఒకటేగదిలో బీగంవేసి యుంచవలెనని కాక్సార్ల సంకల్పమని తెలియుచున్నది. కాక్సార్ల సదుద్దేశాల పరిణామం ఎంత విపరీతంగా నుండునో యని పోలీసువారు కూడ భయపడినట్లు తోచుచున్నది. ఈ కారణమువల్లనే కాబోలు మలబారు హిల్ ప్రాంతంలో నివాసాలు లేనివారు గాంధి జిన్నా సంభాషణలు జరుగుకాలంలో ఆ ప్రాంతానికి పోకూడదని బొంబాయి పోలీసుకమిషనరు ఉత్తరువు ప్రకటించిరి కాక్సార్లు పట్టి ఆర్భాటాలు గావింపక శాంతమగు విధంగా మసీదులలో సాంఘికసమస్యా పరిష్కారం విషయమై ప్రచారం సాగించుచున్నారు.

### ఆంగ్లో ఇండియనుల వెఖరి

బొంబాయిలో అల్పసంఖ్యాకుల వర్గములయందు ఆందోళన అలజడి అధికమైనది. నిన్నటిదినం ఆంగ్లో ఇండియను సంఘపు బొంబాయిశాఖ వార్షిక సమావేశంలో బొంబాయిశాఖ అధ్యక్షుడు ప్రేటరుగారు మాట్లాడుచు ఆంగ్లోఇండియను సంఘపు కోరికలను హక్కులను తెలుపు మెమోరాండమును తయారుచేసి దానిప్రతిని గాంధిజిన్నాలకు అందచేయవలెనని చెప్పిరి. సాంఘిక విభేదాలు భారత రాజకీయ సమస్యా పరిష్కారమునకు అడ్డుతగులుచుండె ననియు, గాంధి

2 వ పేజీ చూడుడు

## 'అమెరికా జోక్యం కలుగజేసికొనదు'

కరాచి, ఆగస్టు 21 : అంతర్జాతీయ ఆర్థిక మహాసభ నుండి తిరిగివచ్చిన ఎ డి శ్రాఫు గారిని ఆసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధి సందర్శించి భారత సమస్యల విషయమై అమెరికావారి వైఖరిని గూర్చి ప్రశ్నింపగా వారిట్లు చెప్పిరి:—"అమెరికావారు భారత సమస్యల విషయమున జోక్యం కల్పించుకొని ఏమైనను చేయుదురని తలచువారు కేవలం పెద్దివారు."

## మార్షల్ పెటాన్‌ను అరెస్టుచేశారా?

లండన్, ఆగస్టు 22 :

మార్షల్ పెటాన్‌ను అరెస్టుచేసి ఎక్కడికో తీసుకు వెళ్లారని స్విస్ రేడియో మంగళవారంరాత్రి ప్రకటించింది. మార్షల్ పెటాన్‌ను ఎవరు అరెస్టుచేసిందీ మాత్రం ఈ రేడియో స్పష్టంగా ప్రకటించలేదు.

## ప్రభుత్వోద్యోగులలో లంచగొండితనం

### ప్రభుత్వం క్రొత్త ఆర్డినెన్సు

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 22 : ప్రభుత్వోద్యోగులకు లంచాలద్వారా సంక్రమించిన ధనాన్ని స్వాధీనం చేసుకునే విషయమై ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. ఏ ఉద్యోగిపైన అయినా సరే, 'లంచగొండితనం' క్రింద కేసువస్తే, వెంటనే విచారణజడ్జీ, లంచాలద్వారా వచ్చిన డబ్బు ఎక్కడైతే నిలవచేయబడిందో, ఆ బాంకునుంచిగాని, ఇతర సంస్థనుంచిగాని, తీసుకోడానికి వీలుగాకుండా, కేసు లో తీర్పు చెప్పబడే పర్యంతం చేయవలసిందని జడ్జీలకు ఉత్తరువులు పంపనున్నట్లుకూడా తెలుస్తోంది. నేరస్థులుగా నిర్ణయింపబడిన వారి సొమ్ము ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది.

ఇందుకుసంబంధించిన క్రిమినల్ లాసవరణ ఆర్డినెన్సు (1944) నొకదానిని ప్రభుత్వం 23 వ తేదీన ప్రకటించిందని అసోసియేటెడ్ ప్రస్‌వార్త. ఈ ఆర్డినెన్సు అమలుజరుపు విషయంలో అంతా అధికారం న్యాయస్థానాలకే కొనగబడిందనీ ఈ ఆర్డినెన్సు ననుసరించి గావింపబడిన తీర్పులపై అపీలుకు కావాల్సినంత అవకాశముందనీ ప్రభుత్వ ప్రకటనవల్ల కెల్లడి అవుతున్నది.

ఈ ఆర్డినెన్సును అమలు జరుపుటకు కారణాల నివిధంగా ప్రభుత్వం వివరించింది. యుద్ధంవల్ల ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల నుపయోగించుకొని, చాలామంది ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. ఈ మోసగాండ్ర అవలంబిస్తున్న పద్ధతుల వల్ల శిక్షార్హులు అమలుజరపడం కూడా కష్టమౌతోంది. వీరు తమ ధనాన్ని ఎక్కడెక్కడా దాస్తున్నారో కనుక్కోవడం దుర్లభంగావుంది. పరిస్థితుల నన్నింటినీ బాగా విచారించి, రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించినమీదట అశాస్త్రీయ పద్ధతులచే సంక్రమించిన ఆస్తి అన్యాక్రాంతం చేయడాన్ని నివారించడానికి చర్య తీసుకోవడం అవసరం అని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది

## సీన్‌వద్ద నాజీలకు ప్రమాదం

### నదికి తూర్పుగా శత్రుసేనల ప్రతిఘటన

లండన్, ఆగస్టు 22 : పారిస్ నగరానికి రెండువైపులా మిత్రసేనలు సీన్ నదినిదాటినవని 'సుప్రీమ్' కార్యాలయంనుంచిరాయిటర్ ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు.

### జర్మను ప్రతిఘటన

సీన్ నది తూర్పు ఒడ్డున జర్మను సేనల ప్రతిఘటన తీవ్రతరమవుతున్నదని అమెరికన్ తృతీయ సైన్యంతోవున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. నదిని దాటిన అమెరికన్ దళాలను అరికట్టాలని జర్మనుల యత్నం. నాజీ సైనికులు మరఫిరంగులను, మోర్టార్లను మిత్రసేనలపై ఉపయోగిస్తున్నారు.

### లిస్యూ మిత్రవశం

పారిస్‌కు ఆగ్నేయంగా 60 మైళ్ల దూరంలోవున్న సెన్స్ పట్టణం మిత్రవశమైంది. అర్జెంటాన్-ఫలెయిసీ చక్రబంధంలో జర్మనుల గతి అతి ఘోరంగా పరిణమించింది. ఇప్పుడు ఈ చక్రబంధం చక్రబంధం స్వరూపంలో లేదనే చెప్పవచ్చు. ఇక్కడ ఖైదీలుగా పట్టుబడిన జర్మన్ సైనికులకంటే హతులైన జర్మనుల సంఖ్యే ఎక్కువ. లిస్యూ పట్టణాన్ని మిత్రసేనలు ఆక్రమించుకున్నవి.

పదిహేను గంటలసేపు భయంకరమైన యుద్ధంజరిగిన తర్వాత జర్మన్ సేనలు ఇటాంపిస్, మాలిమెర్బ్రేస్ పట్టణాలను ఖాళీచేసినవని జర్మను ప్రకటన తెలియజేస్తున్నది. ఇటాంపిస్ పారిసుకు నైరుతిదిశగా 33 మైళ్ల దూరంలో ఆర్లీన్సు రైలుమార్గంలోనూ, రెండోపట్టణం ఇటాంపిసుకు తూర్పుగా 15 మైళ్ల దూరంలోనూ వున్నది.

రాంబోయిలెట్ ప్రాంతంలో యుద్ధం సాగుతున్నదనీ, ఆర్లీన్సుపై జర్మను భీరంగులు కాల్పులు సాగిస్తున్నవనీ 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన.

### అమెరికన్ విజయాలు

సీన్‌నదికి పశ్చిమంగా అమెరికనుసేనలు జర్మను రక్షణశ్రేణిపై విజృంభించి సెయింట్ ఆండ్రీ డీల్వూడ్, (దూరం 15 మైళ్లు ఉత్తరంగావున్నది.) నోనాన్‌కోర్ట్, వెర్నీల్ పట్టణాలను పట్టుకున్నవి.

### మిత్రపురోగమన ప్రాధాన్యం

పారిస్‌కు దక్షిణంగా వున్న సీన్ నదీ తీరాన్ని చేరిన అమెరికన్ కవచదళాలు నదిని దాటినవనీ, ఇది జర్మను సేనలకు ప్రమాదదిన్నమనీ రాయిటర్ మిలిటరీ విలేఖరి వ్యాఖ్యానిస్తున్నాడు. పశ్చిమదిశనుంచి జర్మనీపై దండయాత్ర సాగించడానికి అనువైన ప్రాచీనరహదార్లను జనరల్ పాటన్ సేనలు సమీపించడంలోనే నాజీ జర్మనీకి ప్రమాదం ఇమిడివున్నది. సీన్‌నది తూర్పు ఒడ్డున మిత్రసేనలకు స్థావరం లభ్యమైనట్లయితే, ప్రాన్సు యుద్ధంలో మిత్రసేనలు మరొక లక్ష్యంతో - జర్మనీపైకి - పోరాటం సాగిస్తవి. ప్రస్తుత యుద్ధరంగానికి ఈ రెండోలక్ష్యం 800 మైళ్ల దూరంలో వుంటుంది మధ్య, ఉత్తరరంగాలలో జర్మనులు ఒకేసారి రెండు దండయాత్రలను ఎదుర్కొనవలసి వస్తుంది. మిత్రపురోగమనం సర్వవాహిన సరుపాయా

2 వ పేజీ చూడుడు

## బర్మాలో మిత్ర పురోగమనం

క్యాండి, ఆగస్టు 22 : 14 వ మిత్రసేన బర్మాలో 5 మైళ్ల దూరమునకు పురోగమించియున్నది. జపాను సైనికులు మైళ మైలుకు యిపుడు నిరోధమొసగుట మానిమన సైన్యాలకు చేరువలో లేకుండా దూరముగా నున్నారు.

ప్రస్తుతం మిత్రసేనలకును, శత్రుసేనలకును తాకిడిలేదు అడవులు కొండలను మిక్కిలి కష్టముతో మనసేనలు దాటవలసి యుంటున్నది. దీనికితోడు వాతావరణం బాగాలేదు. ఇన్ని ప్రతికూలపరిస్థితులున్నను, మిత్రబలాలు బర్మాజాతులయొక్క సహాయంతో ఏనుగులమీద రవాణాపనులు సాధించుకో గల్గుచున్నారు. బ్రహ్మ సరిహద్దులో కువైపు అను గ్రామమును 14 వ మిత్రసేన ఆక్రమించుకొనెను. కాబాలోయలోని పరిస్థితియందు మార్పేమీ లేదు. అరకానులో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నప్పటికీ పహారాచర్యలు సాగుచున్నవి. (అ. ప్రె)

## 'భారతదేశం భారతీయులకే'

### ఇతరుల ఆధిపత్యాన్ని సహింపమని జిన్నా

### తావుకాంగ్రెస్‌విరోధులం కామని లీగ్ అధ్యక్షునిప్రకటన

బొంబాయి, ఆగస్టు 21: మేము కాంగ్రెసుకు శత్రువులము కాము. కొన్ని విషయములలో మేము కాంగ్రెసుతో ఏకీభవింపము. అంతియే. అందరికి శత్రువులగు వారిని ప్రతిఘటించునప్పుడు మనము ఏకము కావలెను' అని పంజాబు విద్యార్థులు బెంగాల్ రిలీఫ్ కమిటీపక్షమున ఆగస్టు 5 తేదీన కలిసికొన్న పంజాబు విద్యార్థులకు మిస్టర్ జిన్నాస్, బ్రిజ్‌జ్ మోహతాగారలకు తన పాకిస్థాన్ కోర్కెను వివరించుచు ఎమ్ ఏ. జిన్నాగారు చెప్పిరి. ఇంకను వారిట్లు చెప్పిరి: కేంద్ర ఎసెంబ్లీలో లీగువారు కాంగ్రెసుతో చేరలేదా? అందరముకలిసి వోటుచేసి ప్రభుత్వమువారికి సడ్డలు కలను నిరాకరించియుంటిమి. ఉభయులుకలిసి పనిచేయుదగిన ప్రదేశాల్లో కలసి పనిచేయవలెను. పాకిస్థాను యేర్పడినతరువాతగూడ ఉభయులును కలిసి చేయవలసిన పనులనే కముబందును. మాకు ప్రత్యేక రాజ్యమేర్పడినయెడల ఒకరితో నొకరికి సంబంధము వుండదని యర్థముకాదు. పాకిస్థాను యేర్పడినప్పుడు హిందువులును మహమ్మదీయులును సుఖింతురని నేను నమ్ముచున్నాను. ఉభయులకు అది శ్రేయస్కరము. ఇతరులు, వారు అఫ్‌గనులైనను సరే, పఠానులైననుసరే, మనపై అధికారము నెరపుటకు మనము అంగీకరింతుమని మీరు తలతురా? 'భారతదేశము భారతీయులది. భారతదేశము జోలికి రావద్దు' అని వారితోను, ఇతరులతోను మనము చెప్పెదము. పాకిస్థాను మీదికి యితరులు దండెత్తి వచ్చినప్పుడు హిందువులు దానిని రక్షింపముందుకు రాకపోవుట కర్థ అవివేకముగా నుండును. ఇట్టులే హిందూస్థానుమీదికి యితరులు దండెత్తి వచ్చినప్పుడు మహమ్మదీయులు దానిని రక్షింపముందుకు రాకపోవుటగూడ అవివేకము."

బెంగాలులో సమష్టి సహాయక సంఘమువారు గావించిన పనిని గూర్చి ప్రస్తావించుచు, 'అది ఒక్క హిందువులకు, మహమ్మదీయులకు, లేక క్రైస్తవులకు మాత్రమే సంబంధించినదికాదు. మానవకోటి కంతటికిని సంబంధించినది' అని జిన్నాగారనిరి.

'బెంగాలులో ఒక్క మహమ్మదీయులకు మాత్రమే సేవ సేవ్యడును ద్రవ్య సహాయము పంపలేదు ఒక్క మహమ్మదీయులకు మాత్రమే సహాయము పడితినని చెప్పికొన్ని వర్గములవారు నన్ను దూషించుచున్నారు. తమ స్వమతస్థులు సహాయమునకై యాచించినవారే ఈ విధముగా నన్ను దూషించుచున్నారు. ఇందుల్ల అనుమానము లేర్పడుచున్నవి, అని జిన్నాగారు చెప్పి యిట్టిదుష్ప్రచారమునకు చాల నొచ్చుకొనిరి. (యు. ప్రె.)

సంతానం తప్పక కలుగును
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లనదుకు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రిమండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7 మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.
ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

WANTED

WANTED CANDIDATES FOR TRAINING for civil Railway jobs. Monthly Scholarship & Rail Fare. Apply with stamp to:—The Superintendent, Railway Training school, Ambala City,

కూరగాయ విత్తనములు

20 జాతుల ఇంగ్లీషు మరియు ఇండియన్ కూరగాయ విత్తనములు 20 ప్యాకిట్లు రు. 4/ గ్యారంటీ జాతులు. S. G. నాగణ్ణ బ్రదర్సు, అలసూరు–బెంగళూరు.

## సర్క్యులరు

ఈనెల 9వ తేదీ గుడివాడలో జరిగిన మిల్లింగు టెస్టుకు పర్యవసానముగా, శ్రీ గవర్నమెంటువారు ధాన్యము సీలింగు ధరలు మార్పుచేయుదురని మిల్లుల యజమానులు, రైతులు దురభిప్రాయములో నున్నట్లు తెలియవచ్చినది. ఆవిధముగా శ్రీ గవర్నమెంటువారు ధరలు ఎక్కువ చేయవలెనను ఉద్దేశ్యములో లేరని యిందుమూలముగా మిల్లులయజమానులకు, రైతులకు తెలియపర్చడమయినది.

గ్రెయిన్ పర్చేజు ఆఫీసరు, బెజవాడ.

## ప్రకటన

శ్రీకాకుళం సబుజడ్జి కోర్టులో
E. P. No. 78/44.
(in O. S. 20-32 on the file of Berhampur Sub-court).

2 to 6 వాదులు:–అప్పన్నపాత్రి వగైరాలు.
ప్రతివాదులు:–బొడ్డుపల్లి చినబాబు వగైరాలు.

ఈ నెంబరు డిక్రీ అమలులో 1-3 ప్రతివాదులకు చెందిన విశాఖపట్నం డిస్ట్రిక్టు శ్రీకాకుళం సబు డివిజనులో ఆమదాలవలస గ్రామమధ్య వున్నటువంటి 50 × 30 మూరలు, సుమారు కొబ్బరిచెట్లుగల నివేశనసహితమైన పెంకుటిండ్లు పెరడున్నూ,

II. డిటో డివిజను నర్సన్నపేట సబు డివిజను తిలారు రైల్వేస్టేషనుదరి రాయిపాడు అగ్రహారం పశ్చిమదిశనువున్న 15 × 50 మూ॥ సుమారు కొబ్బరిచెట్లుగల 5, 7 to 10 ప్రతివాదులకు 2 సాలులుగల పెంకుటి పూరిని నివేశనసహితమైన యిల్లున్నూ.

III. డిటో గ్రామంలో ఉత్తరశ్రేణిలో వున్న 200 × 150 మూ॥ సుమారు కొబ్బరిచెట్లుగల పై ప్రతివాదులకు సాల నివేశనసహితమైన పూరియిల్లు, మామిడితోట సహితమున్నూ.

IV. డిటో గ్రామంలో పై ప్రతివాదులకు 300 × 40 మూ॥ సుమారు కొబ్బరిచెట్లుగల కాంపౌండులోవున్న ధాన్యం, మిల్లు, అందులోవున్న యింజన్, అందు తాళాయత్తు సామగ్రి సహితమున్నూ.

పై కోర్టువారియెదుట 25-9-44 తేదీని పగలు 11 గం॥ల లగాయితు వేలం కాబడును గనుక వేలం పాడేవారు ఆనాటికి హాజరు కావలెనని తెలియపర్చడమయినది.

| | | | |
|---|---|---|---|
| 1st lot upset price | Rs. | 10,000 |
| 2nd ,, | do. | ,, | 2,500 |
| 3rd ,, | do. | ,, | 3,500 |
| 4th ,, | do. | ,, | 25,000 |

Chicacole, 17-8-44. } V. Suryanarayana, Vakil for the D. Hr's.

ఉచిత సలహా

పండిత ఐ. ఎస్. గోపన్
ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్సచేయుదురు.
గోపన్ కాయసిద్ధి మకరధ్వజము
బలము, ధాతుపుష్టి జీవత్వమునకు వుపయోగించుడు.
టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.
తేపాలపెట్టె 278,
ఎగ్మూరు :: మద్రాసు.

నెరసిన వెంట్రుకలకు పరమౌషధము
KALA TEL (Regd.)
కాలా తేల్ (రిజిస్టర్డు)
భారతీయ వనౌషధులలో శాస్త్రీయపద్ధతులమీద చేయబడినది, తెల్లవెంట్రుకలను సరిచేయగల పుత్తడి ఔషధము, క్రమంగా వాడితే చుడుళ్ళనుంచీ నల్లని క్రొత్తవెంట్రుకలు యెదుగుతవి. ప్రమాదకరమైన రసాయనికము లేవీ లేవు. వెంట్రులను రాలకుండా చేస్తుంది. సీసా 1.కి రు. 2-0-0 మాత్రమే పోస్టేజి వేరు. వర్తకు లందరివద్దను కెమిస్టులవద్దను దొరకును. తాబేలు ఆంగ్లీషువారి ప్రాయము.
సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
ఢిల్లీ కెమికల్ అండ్ టెక్ ఫ్యూమరీ వర్క్సు,
సుత్రాన్‌మండీ, లాహోర్.

# గంటల పంచాంగం

తారణ సం॥ భాద్రపద శు॥ పంచమి
1944 సం॥ ఆగస్టు 24 గురువారం
సూ॥ సం ప 10-35 చిత్త ఉ 9-4 వర్జ్యం ప 8-7 మొ 4-51 శు.
శు॥ షష్ఠి ఆగస్టు 25 శుక్రవారం
సూ॥ మ ప 11-4 స్వాతి ప 10-59 వర్జ్యం సా 4-58 మొ 6-40 శు.

# ఆంధ్రపత్రిక

తారణ సం॥ భాద్రపద శు॥ పంచమి
గురువారము

# ఆంధ్రమహాసభ: కార్యకర్తల బాధ్యత

'ఆంధ్రమహాసభ పరిస్థితులు' అనే శీర్షికతో ఈనెల 18-వ తేదీ మాచే వ్రాయబడిన సంపాదకీయానికి సమాధానపూర్వకంగా ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ గా. హరిసర్వోత్తమరావు గారంపిన లేఖను స్థలాంతరంలో ప్రకటిస్తున్నాము. ఆంధ్రమహాసభకు లక్షమంది సభ్యులను చేర్చిపెట్టవలసిందని ఆంధ్ర సంస్థలకు విజ్ఞప్తి చేస్తూ లోగడ 16వవ తేదీ ప్రధాన కార్యదర్శులు చేసిన విజ్ఞప్తిలో 'అచ్చటచ్చట సభ్యులను జేర్చు ప్రయత్నములు కొద్దిగా జరిగినవి. కాని, తగినంత విరివిగా ఇప్పటి కింకనుజరుగలేదు.' అనిన్నీ, ఆంధ్రమహాసభ కార్యవర్గ సభ్యులు, స్థాయిసంఘ సభ్యుల మీద ఈ బాధ్యత హెచ్చుగా నున్న దనుటకు సందేహములేదు. కాని, వారి మూలకముగనే యీ పని జరుగవలెనని దేశ మెదురుచూడ రాదు.' అనిన్నీ, పైవాక్యములు రెండూ ప్రధాన కార్యదర్శులు ప్రయోగించినవే గాని ఇతరులాడిన మాటలు కావు. ఆంధ్రమహాసభ నిర్వర్తించవలసిన విధులలో లక్షమంది సభ్యులను సమకూర్చటం అన్నిటికంటె ప్రధానమైందని మేముభావించము. ఆంధ్రత్వ విశిష్టవికాససిద్ధీ, ఆంధ్రరాష్ట్ర స్థాపన, ఆంధ్రభాషా విజ్ఞాన, కళా, ఆర్థికాది సర్వతోముఖాంధ్రాభ్యుదయానికి నిరంతర కృషి చేయటం మహాసభయొక్క ఉద్దేశాలైనప్పుడు ఈ ఉద్దేశాలకు ప్రతి కూలురెవ్వరూ ఆంధ్రులలో వుండజాలరు. ఒకవేళ వుండినప్పటికీ అట్టివారిని వేళ్లపై లెక్కించవచ్చు. కాబట్టి, యావదాంధ్రుల యొక్క బహుముఖాభివృద్ధికి పాటుబడే ఆంధ్రమహాసభకు, అణాచెల్లించి చందాదారులుగా చేరకున్నా, ఆంధ్రులందరు సభ్యులుగానే భావించవచ్చు. ఇంతవర కాంధ్రమహాసభ ఇంచుమించు ఇదే సంప్రదాయాన్ని అనుసరిస్తూ వచ్చింది. కాని, ఏ కారణంచేతనైతేనేమి, లక్షమంది అణా చందాదారులను జేర్చవలెనని ఆంధ్రమహాసభవారు తీర్మానించారు. ఈ తీర్మానం ఏ నాడో బళ్లారి సమావేశమప్పుడు జరిగింది. ఐతే నాడు మొదలు నేటివరకీ తీర్మానం క్రియారూపం దాల్చక పట్టికాగితపు తీర్మానంగా నిలచి పోవటానికి కారణమేమి? అవసరమని ఎంచి, ఆమోదించిన పిమ్మట తమకర్తవ్యపాలన చేయకపోవటం హర్షించదగిందేనా? ప్రధానకార్యదర్శి అభిప్రాయాను సారమే ఈ విషయంలో 'కార్యవర్గ, స్థాయిసంఘ సభ్యుల మీద బాధ్యత హెచ్చుగా నున్న దనుటకు సందేహములేదు.'

కాని, మరల కార్యదర్శి మాటలలోనే 'తగినంత విరివిగా ఇప్పటి కింకను పని జరుగలేదు.' ఈ మాటలు ఆంధ్ర మహాసభ యొక్క ప్రస్తుత నిస్సహాయస్థితికి నిదర్శనం కావా? మహాసభ కార్యకర్తలే విషయమై తమ బాధ్యతలను నిర్వర్తించలేదని కార్యదర్శులు గర్భితంగా సూచించినఅభిప్రాయాన్నే బహిరంగంగా మేము చెప్పటం 'కార్యకర్తలమీద 'మాకు' గల అనాదరణను మాత్రం వ్యక్తపరచడం' అనిపించుకుంటుందా? లక్షమంది సభ్యులు చేరవలెనన్న తీర్మానమా మోదించబడి నెలలు గడిచినవి. సంవత్సరాలు గడవనున్నవి. ఇంతవరకు ఎన్ని వేలమంది సభ్యులు చేరినారో చెప్పటానికికూడా ప్రధాన కార్యదర్శులు సాహసించలేక పోయినారు. జరగవలసిన పనిలో కొంతవరకైనా జరిగి, ఏస్వల్పమో అవశిష్టం వుండినట్లయితే, కార్యదర్శుల సమర్థన సబబుగా వుండేది. సభ్యులను చేర్చేందుకని కార్యదర్శులలో వొకరిదివరకు కొన్ని దఫాలు కార్యక్రమం ప్రకటించడమూ, విరమించడంకూడా సంభవించింది. ఇదివరకు గడచిన గడువులకంటె, ఈ దశరా గడువులో పల ఒక్కతూరిగ పరిస్థితులు తలకిందుగా మార్పుచెందుతవని విశ్వసించటానికి పూర్వానుభవం ఏ మాత్రమైనా ఆధారంగా వుండవద్దా? రేపీగడువుకూడా తప్పినట్లయితే ఒక్కలక్షమంది ఆంధ్రులైనా ఆంధ్రమహాసభలో చేరటానికి సిద్ధంగాలేరన్న అపఖ్యాతికి దేశం గురికాదా? కాబట్టి, 'ఎవరి కొరకో దేశం ఎదురుచూడరాదు' అనీ, 'మా కార్యవర్గసభ్యులకూ అంత సుఖపుకాదు' అనీ ప్రధాన బాధ్యతలు గలవారు తప్పుకొనక, దీక్షతో పనికి పూనవలె నని హెచ్చరించడం 'హడావుడిగా విమర్శించడము' అవుతుందా?

మద్రాసు ప్రభుత్వంవారంపిన సమాధానం పత్రికలు ప్రకటించినా, కార్యదర్శి, కోశాధికారులు ప్రత్యుత్తరించినా, బెజవాడ విలాసానికి పంపినా మని ప్రభుత్వంవారంగీకరించినా, తమ చేతి కింకా అందలేదని అంటూ మహాసభాధ్యక్షులు ఆ సమాధానం వచ్చినట్లే గుర్తించకపోవడమూ, గుర్తించి భవిష్యత్కార్యక్రమానికి గడంగకపోవటమూ అసాధారణమన్నాము. తమ కెందుకు చేరలేదన్న విషయమై ప్రభుత్వంవారితో ఉత్తరప్రత్యుత్తరాలు జరపటం దోషమన లేదు. కార్యదర్శి, కోశాధికారులకు సదరు సమాధానం అందిందని కూడా సూచించడం కాదు. కాని, తమచేతి కందినా, అందకపోయినా, ఇన్నింటినిబట్టి సమాధానం పంపబడినట్టే పరిగణించి, తమ కర్తవ్యాన్ని సభవారాలోచించవలసింది. అట్లాపరిగణించబట్టే గదా ప్రధాన కార్యదర్శీ, కోశాధికారులు ప్రభుత్వ సమాధానంపై విమర్శించింది. వీరుభయులూ గుర్తించిన సమాధానాన్ని అధ్యక్షులెందుచేత గుర్తించలేదు? చెన్నపురిలో కార్యాలయం వుండగా, ప్రధాన కార్యదర్శివగైరా మునుపటివలెగాక, అహర్నిశలు కట్టుదిట్టంగా పనిచేస్తూవుండగా, ప్రభుత్వసమాధానం బెజవాడవిలాసానికి ఎందుకు పంపబడవలసి వచ్చింది? కార్యాలయం చెన్నపురికి మార్చబడినట్టు తమ విలాసం మార్పును కార్యదర్శులు ప్రభుత్వంవారికి సకాలంలో తెలియచేస్తే ఈ అవకతవకలు సంభవించి వుండకపోవచ్చునే! ఆమాత్రం యోచనలేని వారు ఇతరుల ప్రస్తుతాప్రస్తుత విచక్షణమై వ్యాఖ్యానానికి పూనుకోటం సాహసంకాదా? తమతప్పులను సమర్థించుకోటానికై ప్రయత్నించక, కార్యకర్తలు ఆత్మపరిశీలన చేసుకొని, అసలు దోషమెక్కడనో కనిపెట్టి, దానిని సవరించటానికి యత్నించడం యుక్తమయిన పని. ఆంధ్రమహాసభ ఆంధ్రుల నిత్యజీవితంతోనూ, వారి దైనందిన సమస్యలతోనూ ఎంతవరకు సంబంధం కలగజేసుకుంటున్నది? అప్పుడప్పుడు జరుగు మహాసభా సమావేశాల సంరంభం తప్ప, సంవత్సరం పొడుగునా ఈ సభ చైతన్యం లేకుండా నామమాత్రంగా నడపబడటానికి హేతు వేమి? సభా సారధ్యం లోపరహితంగా వుంటే దేశంలో ఈ సంస్థకు ప్రజాదరణ ఇంతకు ఇనుమిక్కిలిగా వుండేది కాదా?

రాగల ఆంధ్ర రాష్ట్రానికి మద్రాసు రాజధానీ నగరంగా నిర్ణయించబడింది. మద్రాసు ఆంధ్రులలో ఆంధ్రత్వప్రచారానికి ఆంధ్రమహాసభవారేపాటి కృషి చేశారు? మద్రాసు పాఠశాలలలో తెలుగుచదువు నెలకొలుపు నట్టివుద్యమానికి వీరెంతవరకు పాటుబడ్డారు? చివరకు 'కేసరీ' తెలుగుపాఠశాలకు ప్రభుత్వంవారు అనుమతి యివ్వగలందులకు చిన్న మెత్తుపనిచేసినారా? మూడులక్షలపైచిలుకు ఆంధ్రజనాభాగల చెన్నపురిలో ఇక్కడ కార్యాలయం పెట్టుకొని, ఎందరు ఆంధ్రులను సభ్యులుగా చేర్పించారు? బ్రాడ్‌కాస్టింగు సభ్యులు సర్ సుల్తాన్ అహమ్మద్‌గారికక్కడకు వచ్చినప్పుడు రేడియోవిషయమై ఆంధ్రులకుగల కొరతలను నివేదించటానికై ఆంధ్రమహాసభా కార్యనిర్వాహకులు కనీసం మొక్కుబాయబారం నిర్వహించలేరైరా? ఆంధ్రదేశంలో వివిధ మంత్రులాల్లోనూ రేషనింగు, ధాన్యపుధరలు మొదలైన సమస్యలవిషయమై జనసామాన్యం యొక్కా రైతాంగంయొక్కా కష్టసుఖాలను గూర్చి ఆంధ్రమహాసభా కార్యకర్త లేమాత్రం శ్రద్ధవహించారు? ఆంధ్రమహాసభవట్ల మాకు అభిమానం వుండబట్టే, ఆంధ్రాశయాలను ఆదినుంచీ మేము బలపరుస్తూ వుండబట్టే ఆంధ్రమహాసభ ప్రస్తుత కార్యకర్తలను మేమీప్రశ్న లడగవలసివచ్చింది సంస్థ నాశ్రయించి యుండే లోపాలను తమకు తామే గ్రహించిగాని, ఇతరులవల్ల తెలిసికొనిగాని, ఆంధ్రమహాసభను ఆదర్శప్రాయంగానూ, ఆంధ్రమహాజనుల ఆదరణకు పాత్రంగాను చేయవలసిందని కార్యనిర్వాహకులకు మరల మావిజ్ఞప్తి.

# దక్షిణ ఫ్రాన్స్

1 వ పేజి తరువాయి

బ్రెస్ పరిసరాలు చేరినవి. ఎయిక్స్ వాయవ్యంగావున్న సెయింట్ కన్నటేను కూడా మిత్రదళాలు చేరుతున్నది.

వెంటాబ్రెస్ ఎయిక్స్ ప్రావెన్సునుంచి ఇటాంగ్‌కు పోయే రహదారిపై వున్నతి ఇటాంగ్ రోన్ నది ముఖద్వారం కద్దవున్న ప్రముఖ సరస్సు.

తమ రంగంలో శత్రుసేనలు భీతావహంతో పలాయనం చిత్తగిస్తున్నవని జనరల్ అలెగ్జాండర్ షాచ్ (దక్షిణ సైనికదళాధిపతి) ప్రకటిస్తున్నాడు. డాగ్విసాన్ ఆసుపత్రి తోపాటు 28 మంది జర్మన్లు కూడా మిత్రవశమైనారు. వీరు గాయపడిన మిత్రసైనికులకు సపర్యలు చేస్తున్నారట.

# శాంతిరక్షణ

## అమెరికా విధానం

### ప్రపంచ భద్రతా సమావేశంలో హాల్ ప్రసంగం

వాషింగ్టను, ఆగస్టు 21: డ్యూమర్టన్ ఓక్స్‌లో ప్రారంభమైన ప్రపంచ భద్రతా మహాసభకు హాజరయిన బ్రిటిషు, యునైటెడ్ స్టేట్సు, సోవియటు ప్రతినిధులను సంబోధిస్తూ నేను యునైటెడ్ స్టేట్సు స్టేటు కార్యదర్శియైన కార్డెల్ హల్లుగారు ఇట్లన్నారు: "ఈ సంగ్రామ విజయానంతరం, తరతరాలవరకున్ను సమసిపోని విధంలో శాంతిని, స్వేచ్ఛను, ప్రగతిశీలమైన అభ్యుదయాన్నీ స్థాపించుటకు కావలసిన అస్తిభార నిర్మాణానికి మనమంతా ఇప్పుడు చేతులు వేసి తోడ్పడవలసిన భారం మనపైనున్నది. స్వాతంత్ర్యానికి వలెనే శాంతికికూడా అఖండితమైన నిరంతర భక్తి, ఎడతెగని హుషారు కావలసియున్నవి. దానిని నిలబెట్టుకొనుటకు గట్టిగా పూనుకోవలెనంటే ఇష్టాపూర్తితో కూడిన ప్రబలప్రయత్నం అవసరమైయున్నది. యావద్రాజ్యాలలోనూ నిరంతర స్పృహ కారబుద్ధీ, మంచి ఇరుగు పొరుగులలో మంచి ఇరుగు పొరుగులుగా పరస్పరమూ నివసించవలెననే బద్ధదీక్షకూడా చాలా అత్యవసరమైయున్నవి. శాంతిసంరక్షణ అనేది యావన్మందీ విచక్షణ లేకుండా సర్వసమత్వంతో అక్కరమూపవలసిన విషయమనీ, రాజ్యాలకూ రాజ్యాలకూమధ్య ఎన్నివిభేదాలువచ్చినా, ఎన్నితగాదాలు వచ్చినా కూడా శాంతిసూత్రాలనే పట్టుకొని పరిష్కరించుకోవలసినంతటి ప్రాముఖ్యం గలిగి అమూల్యమైనట్టివన్నీ అనే భావానికి ఒప్పుకుంటే కాని శాంతిస్థాపనకు సాధ్యపడదు.

### బలప్రయోగం

కాని, వట్టి ఈ సంకల్పాలు ఉన్నంత మాత్రంచాలదు. ఆ సంకల్పాన్ని క్రియారూపంలోకి తేగలిగిన సంస్థలు కూడా ఉంటేనే కాని ప్రయోజనం లేదు. నేను చెప్పుకున్న ఈ అస్తిభారమంతా అంతర్జాతీయతగాదాలను శాంతియుతంగా పరిష్కరించేయేర్పాట్లకున్ను, అవసరమైతే శాంతికెరుగ్గాక వచ్చే చెదరింపులను, శాంతిభంగ ప్రయత్నాలను అరికట్టి అణచివేయడానికి సమష్టిగా బలప్రయోగం చేయుటకున్ను ఉపబలకంగా ఉండవలెను. చిన్నా పెద్దా, గట్టి మెతకా విచక్షణలేకుండా శాంతికాముకులైన రాజ్యాలన్నీ ఒక న్యాయపట్టం కింద సరిసమానమైన వ్యవస్థలో భాగస్వాములుగా ఉండవగిన సామ్రాజ్య సమత్వసిద్ధాంతి మొక్కటే ప్రపంచ శాంతి భద్రతలరక్షణకో సంభావి అంతర్జాతీయ సంస్థలకు పునాదులు వేసి సక్రమ వ్యవస్థా నిర్మాణానికి దారి యేర్పరచవలసి యున్నదని పదేపదే యెరూనొక్కి చెప్పవలసిందిలేదు. ఆ సంస్థలయందు మన మాశోపించే అవసరాలను బలశక్తిచే విషయంలో ఆ సంస్థల కార్యక్రమందు పాల్గొనే రాజ్యాలవారు ఎంతేతమట్టుకు సమష్టి కర్మకాండకు సౌకర్యతలు నెత్తిన వేసుకొనిపూనుకొంటారో, ఎంతేతమట్టుకు వారు ఆత్మనిగ్రహం కనబరుస్తారో ఈ తరతమాంశాలమీద ఆ సంస్థలు బాగుపడడమో, భ్రష్టుకావడమో ఆధారపడి వుంటుంది. శాంతిసంరక్షణకు ఇతరవిధాలుగా చేసే ప్రయత్నాలన్నీ ఎందుకూ కొరగాకుండా వ్యర్థమైపోయినప్పుడు, చిట్టచివరి సారిగా ప్రయోగించుటకు పనికిరాగల ఊతమూ, సహాయసంపత్తీ, బలమూ లభిస్తేనే కాని ఏ శాంతిభద్రతల సమావేశమయినా తప్పక విఫలమయి తీరతుందని అందరూ ఒప్పుకున్న విషయమే. అటువంటి సహాయసంపత్తి అనుకొన్నదిఅనుకొన్నట్టుగా, నిక్కచ్చిగా తప్పక లభించవలసియున్నది.

అవసరమైనప్పుడు శాంతిభంగ ప్రయత్నాలను అరికట్టడానికి సమష్టి చర్య తీసుకొనుటకు లభ్యమవుతున్న అత్యావశ్యక బల సంపద నంతా ప్రపంచ రాజ్యాలన్నీ తమ తమ శక్త్యానుసారంగా సమకూర్చుకొని నిలవ చెట్టుకోవలసి యున్నది. పైనా ప్రభుత్వంతో కూడా ఇలాటి సంప్రతింపులే జరిపిన మీదట ఈ సంప్రతింపుల పర్యవసానాలను యావత్సంయుక్తరాజ్యాల ప్రభుత్వాలకున్నూ, శాంతిని కాంక్షిస్తున్న తదితర రాజ్యాలవారికిన్ని కూడా సరళంగా తెలిపి తీరవలెనని యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వంవారి ఆశయమైయున్నది. హృదయపూర్వకమైన ప్రజాసహకారం సంపూర్ణంగా లభిస్తేనే తప్ప ఏ సంస్థగాని– ముఖ్యంగా మన ఆలోచనలో నున్న సంస్థలే ఇంత మహాప్రాముఖ్యంగల సంస్థ నాలుగుకాలాలపాటు సవ్యంగా నిలవదొక్కుకొని నెగ్గలేదు. రాజ్యాలకూ రాజ్యాలకూ మధ్య పరస్పరము సవ్యమైన సంబంధబాంధవ్యాలను నెలకొల్పగల ఒక వ్యవస్థను సరిత్రోత్తిగా ఏర్పాటుచేయుటకు సదవకాశం ఎప్పుడు లభిస్తుందా అని సంయుక్తరాజ్యాలలోని ప్రజలందరూ తదేకధ్యానంగా ఎదురుచూస్తున్నారు. ఒకటి కొకటిపోయి కొత్తప్రమాదాలకు దారితీసే శాంతిక్షోభలు సంతోషపడి సంతృప్తిపడరు. న్యాయబద్ధమైన వారికోర్కెలు సక్రమంగా నెరవేరినప్పుడే వారుచేసిన త్యాగాలకు సత్ఫలితం లభించినట్టు."

### బ్రిటను ప్రతినిధి ప్రసంగం

ఈ సమావేశంలో పాల్గొన్న త్రిగాజ్యాలవారున్ను పరస్పర సంప్రతింపుల మీదట వెల్లడించిన ఈ 'మహా పరిష్కారానికి' యునైటెడ్ కింగ్డం ప్రతినిధుల నాయకుడైన సర్ అలెగ్జాండరు కాడోగన్ గారు తమ సంతసాన్ని వెలిబుచ్చి. "గొందరు అనుకొనుచున్నంత కంటె అతిత్వరలోనే శాంతి లభించవచ్చు" నని సూచిస్తూ తత్ప్రాప్తికి అందరూ ఇంకా పడిపడి అడుగులు వేయవలెనని ఆయన కోరెను. భావి అంతర్జాతీయ సహకారానికి నిర్ణయించుకొన్న పథకంలో అంతో ఇంతో అయినా ఒక అస్థిసంజర నిర్మాణానికి వెంటనే పూనుకోకుండా శాంతిసమస్యలు గట్టిగా మనలను ఆకర్షించేటంతవరకూ తొక్కిపెట్టి వుంచి జాగుచేయడం చాలాతప్పని ఆయన హెచ్చరించెను.

బలప్రయోగము స్వస్వరూపంగానే ఒక నీతిమారపద్ధతియని 1919 లో అనేక పాశ్చాత్య దేశాలయందు ఒకభావం బాగా వ్యాపించివుండేది. నిజయులైనవారిద్దరూ గట్టిమట్టుగా వుండి కలిసి కట్టుగా ఉంటేనే శాంతిసంరక్షణకు వీలుంటుందనే భావం ఇప్పుడంతకంటే ఎక్కువగా వ్యాపించివున్నది. మిగిలిన ప్రపంచమీద ఒక పెద్ద నియంతృప్రభుత్వాన్ని బలవంతంగా చుట్టబెట్టవలెనని ఎవరికీ ఉండదు. కాని, ప్రబలజాతులన్నీ తమతమ ఆశయాలలో ఏకీభావం వహించి, తమతమ విధినిర్వహణకు సక్రమంగా సిద్ధపడితేనే తప్ప శాంతి సంరక్షణకు చేయబడే ఏ ప్రయత్నమైనా, ఎంత చక్కటి పద్ధతులలో ప్రారంభమైనదైనా, క్రియలో విఫలమయి తీరతుందన్న విషయం మాత్రము నిశ్చయము.

### రష్యను ప్రతినిధి ప్రసంగం

భావి అంతర్జాతీయ భద్రతా సంస్థ తన సభ్యులతాలూకు శక్తిసంపదనంతనూ ముఖ్యంగా ప్రబల రాజ్యాల శక్తిసంపదనంతనూ వుపయోగించు కుంటేనే స్వేచ్ఛా, స్వాతంత్ర్య సంరక్షణ వీలుపడుకు దని వాషింగ్టన్‌లో సోవియట్ రాయబారిగా వున్నట్టియూ, రష్యను ప్రతినిధుల నాయకుడున్ను అయిన గ్రోమికోగారనిరి.

### ఛేర్లెను ప్రకటన

ఈ రోజున సోవియట్ వర్గంవారు ఈ అంతర్జాతీయ సంస్థ సామాన్య సిద్ధాంతాలను గురించి తమ అభిప్రాయాలను ఇచ్చి మిత్రంగా సమర్పించినట్లు యునైటెడ్ స్టేట్సు సహాయకార్యదర్శియు, భద్రతా మహాసభకు ఛైర్మనగనున్నకోబడిన ఎడ్వర్డు జె. స్టెట్టినియస్ గారు నేడు చేసిన ప్రకటన వల్ల తెలుస్తున్నది. బ్రిటిషు, అమెరికను వర్గాలవారు తమ ప్రకటనలను తరువాత చేస్తారట.

# జిన్నా విచారం

(1-వ పేజి తరువాయి)

జిన్నా సమావేశం ఫలప్రదమైనచో భారత రాజకీయాలలో నూతనయుగం ప్రారంభమగునని యు చెప్పిరి.

అ. భా. ఆంగ్లో ఇండియను సంఘపు అధ్యక్షులు ప్రాంకు ఆంతనిగారు కడచిన వారం కల్యాణులో మాట్లాడుచు యుద్ధానంతరం బ్రిటనులో కార్మిక ప్రభుత్వ మేర్పడవచ్చుననియు, అప్పుడు భారతీయులకు ఎక్కువగా స్వపరిపాలనాధికారాలు ఇవ్వబడుననియు, ఈలోపున ఆంగ్లో ఇండియనులు కాంగ్రెసు ముస్లిం లీగులవలె నిర్మాణబలం వృద్ధి చేసికొనకుండిన సంఘానికే గొప్ప నష్టం కలుగునని హెచ్చరిక తెలిపిరి.

డక్కను జిల్లాలలోని మరాటి బ్రాహ్మణేతరులు కడచినవారం సమావేశమై మరాటి సంఘాలన్నీ ఒకటిగచేరి తమ హక్కులను నిలవబెట్టుకొనుటకై గట్టి ప్రయత్నములు గావింపవలెనని తీర్మానం గావించిరి. అ. భా. పెద్యూలు తరగతులు బొంబాయిశాఖవారు రావుబహదరు శివరాజుగారి నాయకత్వాన సమావేశమై డా॥ అంబేద్కరుగారితో సంప్రదింపకుండ భారత సమస్యను పరిష్కరింప వీలులేదు అభిప్రాయం ప్రకటించిరి.

### డా॥ మూంజి ఉద్బోధ

రాజప్రతినిధికి గాంధిగారికి యిటీవల జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల ఫలితంగ ప్రస్తుతం అమలులో నున్న రాజ్యాంగ నిర్మాణాన్ని మార్చుటకు బ్రిటిషు ప్రభుత్వంవారు యెంతమాత్రము అంగీకరింపరని స్పష్టమగుటచే గాంధిగారు జిన్నాతో సంభాషణలు జరిపి వారి పాకిస్థాను కోరికను అంగీకరించుట నిరుపయోగము, అప్రస్తుతమనియు, ఈకారణంగల హిందూసంఘానికి విచ్ఛిత్తి ఏర్పడనుండుటకై గాంధిగారు బొంబాయి కి ప్రయాణముకాకుండునట్లు అడ్డగింపవలెనని హిందూయువకులను ఉద్బోధించుచు డా॥ మూంజీ గారొక ప్రకటన గావించిరి.

# జిన్నా వ్యాపులు తయారు చేస్తున్నాడు

(స్వకీయవిలేఖరి)

బొంబాయి, ఆగస్టు 23: భారత దేశాన్ని విభాగించుట విషయంలో రాజకీయ నాయకుల అభిప్రాయ ప్రకటనలను జిన్నాగారు శ్రద్ధగా పరిశీలిస్తున్నారు. గాంధీజీతో ఏయే విషయములను యెట్లా మాట్లాడవలెనో జిన్నాగారు ఆలోచించుకొని తమకు స్ఫురించిన ఊహలన్నిటిని క్రోడీకరించుకుంటున్నారు.

గాంధీ–జిన్నా సమావేశం ఈ నెలాఖరున 29 తేదీగాని, 30 తేదీ నిగాని జరుగవచ్చును. ఆ తేదీ నిర్ణయమును వారు సేవాగ్రామమునకు టెలిఫోనుద్వారా తెలియజేస్తారట.

తూర్పు బెంగాలు రాష్ట్రంలోను, పంజాబురాష్ట్రంలోను ఏమండలములను మహమ్మదీయ జనసంఖ్యాధిక్యము గలవిగా నిర్ణయించవలెనో, అనగా, ఏ ప్రాంతములందు ప్రజాభిప్రాయ నిర్ణయం జరుగవలెనో నిర్ణయించుటకై అనేక వ్యాపులను జేశపటములను జిన్నా తెప్పించి పరిశోధన చేస్తున్నాడు. ఆయన కోరిన వ్యాపులను ఆయన అభిమానులైనవారు తెచ్చి సప్లయి చేస్తున్నారు.

# ఆంధ్రమహాసభ కమిటీల సమావేశాలు

ఆంధ్రమహాసభ కార్యకర్త సమావేశము స్థాయీసంఘ సమావేశము రెండును తిరుపతిలో ఈ సెప్టెంబరునెల 3వ తేదీని ఉదయం 8-30 సాయంకాలము 2 గం. జరుగును. డిశెంబరులో ఆంధ్రమహాసభవారు మదరాసుగవర్నరుగారికి సమర్పించిన విజ్ఞప్తికి ప్రభుత్వమువారిచ్చిన సమాధానము సభలకు నివేదించి ముందు కార్యక్రమము లాలోచించడమగును. ఇతర కార్యక్రమము కలదు. స్థాయిసంఘమునకు తీర్మానములు పంపదలచిన సభ్యులు ప్రధాన కార్యదర్శికి ఈ నెలాఖరులోగా అందునట్లు పంపవలెను అని ప్రధానకార్యదర్శి శ్రీ గా. హరిసర్వోత్తమరావుగారు వ్రాయుచున్నారు

# రెండవ రంగం

1-వ పేజి తరువాయి

లతో సాగుతున్నది. పారిస్‌కు దక్షిణంగా చేరిన మిత్రసేనలు జర్మనీపైకి బక్కదూసుదూకవచ్చు. జనరల్ పాటన్ సేనలకూ ఛెర్బోర్గుకూ మధ్య వున్నదూరం కంటే, ఈ సేనలకూ జర్మనీ ముఖద్వారాలకూ మధ్య వున్న దూరం తక్కువనే విషయాన్ని గమనించాలి.

### 3,00,000 మంది జర్మనుల నష్టం

నార్మండీ యుద్ధంలో 3,00,000 మంది జర్మనులు హతులవడం, గాయపడడం, పైకి లుగా చిక్కడం సంభవించిందని రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలుపుకున్నాడు. వేలకొద్దీ జర్మన్ టాంకులు, కొన్ని వేల టన్నుల సరఫరాలను కూడ నాజీలు ఈరంగంలో నష్టపడ్డారు.

### జర్మన్ ప్రకటన

మాంటిన్ వద్ద సీన్‌నదిని దాటివచ్చిన మిత్రసేనలను అరికట్టినట్లు జర్మన్ ప్రకటన తెలుపుకున్నది. పారిస్‌కు దక్షిణంగా తలలు చూపసాగిన మిత్రసైనికులకూడా తరిమివేసినట్లు జర్మన్ ప్రకటన.

# పారిస్ అరక్షిత నగరం

1940 లో మాదిరిగానే ఇప్పుడు కూడా పారిస్ నగరం యుద్ధరంగం కాదనీ, నగరంలో సంఘర్షణలు జరగవనీ బెర్లిను విదేశశాఖ ప్రతినిధి చేసిన ఒక ప్రకటనను జర్మను ఓవర్సీస్ న్యూస్ ఏజెన్సీ ఉదాహరించింది.

### పారిస్ గవర్నర్

పారిస్ నగరానికి గవర్నర్‌గా పని చేయడానికి జనరల్ డీగాల్ మార్షల్ కోనిగ్‌ను నియమించాడని బ్రిటన్ రేడియో ప్రకటిస్తున్నది.

ఆగస్టు, 1 వ తేదీ మొదలు ఇప్పటివరకు జనరల్ పాటన్ సేనలు 109,575 మంది జర్మన్ సైకులకు ప్రమాదాలు కలిగించినవి.

# కనుచూపుమేరలో యుద్ధాంతం

బ్రిటిషు కెనేడియన్, పోలిష్ సేనలు ఫ్రేంచిరంగంలో అత్యుత్సాహంగా పోరాడుతున్నవనీ, వాయవ్య ఫ్రాన్సులో సీన్‌నది వద్ద చేరుకొనవలసినట్లనే జర్మను మిలిటరీ ఆధిపత్యం ఫ్రాన

భరతనాట్యం, అభినయము

శ్రీమతి టి. రంజన

సింహళదేశీయురాలు

ప్రస్తుతం తంజావూరు.

మాయవరంలోని వలపూర్ మాణిక్యంపిళ్లగారి శిష్యురాలు.

26-8-44 శనివారము

సా॥ 6-30 గంటలకు

రశికరంజనీ సభ, మైలాపూరు.

ప్రవేశము ఆహ్వానపత్రికల ద్వారా

వివరములకు:

పాంట్రోవ్ గెస్టుహౌను, 11-బి, మోబ్రేస్‌రోడ్, అల్వారుపేట.



'కల్పక' బట్టల సబ్బు

'కల్పక స్పెషల్' ఇండ్లలో బట్టలుతుకుకొనుటకు ఆదర్శప్రాయమైన సబ్బు. మీరు దానికి ఒకసారి అలవాటుపడితే తిరిగి తిరిగి దానినే కోరుతారు. 'కల్పక'ను మనసుకు పట్టించుకొనడం ఎవరికైనా లాభకరం. ఈ దినమే ఒక బారు తెప్పించి అనన్యమైన దాని ఉపయోగమును అనుభవించండి.

KALPAKA OIL MILLS, LTD.,
Edacochi P. O. (Cochin)



"TONSILO"

"టాన్సిలో" టాన్సిల్సువాపుకు గొంతులోని కండలకు దివ్యమైన చికిత్స.

అపరేషన్ అవసరము లేదు

50 బిళ్లల సీసా ఖరీదు రు. 2/8. (పూర్తిగా కుదురుటకు 6 సీసాలు కావలెను) పథ్యము లేదు. — గుణము తథ్యము. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

INDIAN INSTITUTE OF HOMOEOPATHS,
Extensions, — Kumbakonam, S.I.



తమరు పరాకు చిత్తగిస్తున్నారు!

..."సిజర్స్" సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కాల్చటంలో విచక్షణగలవా రందరికి అవి సంవత్సరాల నుండి అత్యంతప్రియంగా వున్నవి—"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును.

10 సిగరెట్లు 3½ అణాలు.

WILLS'S
SCISSORS CIGARETTES

Si146


## బంజరు భూములు

### 'మాకే ఇప్పించవలెను'

గుంటూరుజిల్లా వ్యవసాయకూలీల కోర్కె

తెనాలి, ఆగస్టు 19: మిలిటరీవారి శిక్షణలెనే మిమపై బంజరుభూములను వ్యవసాయ కూలీలకు ఇవ్వకపోతుంటం బాగులేదనీ, ఆ భూములను వెంటనే సాగుకు వారికి ఇప్పించవలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ 15 వ తేదీన ఇక్కడ జరిగిన గుం. వ్య. కూలీసంఘం కార్యవర్గసమావేశంలో తీర్మానించారు.

మలేరియా వ్యాప్తిని అరికట్ట వలసిందనీ, బియ్యం కంట్రోల్ ధరకు సహకార సంఘాల ద్వారా ఇప్పించమనీ ప్రభుత్వాన్ని కోరడమైనది. సంఘసేవకులపై అక్రోశ మరణానికి పాల్పడిన పాపయ్య, ప్రకాశం, వెంకటేశ్వర్లుగారి కుటుంబములకు సానుభూతిని వెల్లడించడమైనది.

## తిరుమల తిరుపతి దేవస్థాన కమిటి

తిరుపతి, ఆగస్టు 20: తిరుపతి దేవస్థాన కమిటి రా॥ బి॥ శ్రీ వి. రఘునాథరెడ్డిగారి అధ్యక్షతన నిన్న జరిగెను. అందులో రావోపు తిరుమల బ్రహ్మోత్సవమునకు యాత్రికుల సౌకర్యార్థము తగు యేర్పాట్లు చేయుటకు చర్చ జరిగెను. దేవస్థాన పేష్కారుగా యిప్పుడు కోశాధికారిగా యున్న శ్రీ పి. రామసామిరెడ్డిగారినిన్ని, కోశాధికారిగా శ్రీ పార్థసారథిరావు నాయుడుగారిని నియమించిరి. వారు అక్టోబరు నెలలోనే తమ పదవులను స్వీకరింతురు. ఈ నియామకమును గూర్చి తీవ్రమైనచర్చ జరిగినట్లు తెలియుచున్నది.

మీటింగు జరుగు సమయములో ఒక విషయమును గూర్చి చర్చించుచుండగా కమిషనర్‌వారు కమిటీపై తమ అధికారముపై వచ్చుచున్నారనే శేరమును మోపిరి. దీనికి రా॥ బి॥ రత్నసభాపతిమొదలియార్ గారు ఆక్షేపించిరి. ఈవిషయమై తీవ్రచర్చ జరిగింది.

### దేవస్థానపంచాంగము ప్రచురింపగూడదు

దేవస్థానమువారు తమ పంచాంగమును ప్రచురింపగూడదని ప్రభుత్వము వారు ఉత్తరువు చేసినట్లు తెలియుచున్నది.

తిరుమల రోడ్డున పోవు బస్సులకు తదితర బండ్లకు దేవస్థానమువారు పన్ను విధించిరి. కాని ప్రభుత్వమువారు దీనిని ఆక్షేపించిరి. దేవస్థానం కమిటివారు తిరుమలకు పోవుటకు పెట్రోలుబస్సు లివ్వమని ప్రభుత్వమువారిని కోరిరి. కాని ప్రభుత్వమువారు కొత్తబస్సు లిచ్చుటకు సమ్మతి పలేదు. కాని దేవస్థానమువారు పాతబస్సులను కొనినయెడల పెట్రోలిచ్చుదమని తెల్పిరి.

### స్పెసిఫిక్ ఎండోమెంటునుగూర్చిన చట్ట సవరణ

దేవస్థానమువారు స్పెసిఫిక్ ఎండోమెంటుకు సంబంధించిన చట్టమును సవరణ చేయమని పేర్కొనిరి, కాని ప్రభుత్వమువారు, ఎన్నికలవలన వచ్చు ప్రజాప్రభుత్వము వచ్చువరకు అట్లు చేయుటకు వీలు లేదని తెల్పిరి.

### రేమనింగ్ చట్టంక్రింద నోటీసు

మొన్నటిదినము చంద్రగిరి బాయింటు మేజిస్ట్రేటు శ్రీ వి. హెచ్. హుసైనిగారు, అనుమతిలేకుండ తిరుపతిలో బియ్యము నమ్మినందుటకు సుబ్బక్క అను స్త్రీకి 1 నెల కఠినశిక్ష విధించిరి. స్వ. వి.

## కర్నూలు మున్సిపలు కౌన్సిలు డైమండ్ జూబిలీ

కర్నూలు, ఆగస్టు 18: స్థానిక పురపాలక సంఘ డైమండ్ జూబిలికి ప్రభుత్వం 1000 రూపాయలు గ్రాంటు చేయవలెనని 16 వ తేదీన మున్సిపలు కౌన్సిలు తీర్మానించింది. రంజాను పండుగకు యథాప్రకారం కలెక్టరు మంజూరు చేయవలెనని, వృత్తిపన్ను గోడ్డుగర పెంచినందువల్ల కౌన్సిలుకు కలిగే లోటును కొంత ప్రభుత్వం భర్తీచేయవలెననీ కూడా కౌన్సిలు తీర్మానించింది.

## 1244 పౌ॥ పొగాకును భూమిలో పాతివెట్టుట

నెల్లూరు, ఆగస్టు 19: నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలూకాలోని కామిరెడ్డిపాడు గ్రామంలోని మైదానములో 1244 పౌ॥ పొగాకును 16 బస్తాలలో కట్టి గుంటలో గుంటత్రవ్వి పూడ్చి పెట్టి కప్పుటద్వారా పొగాకు అధికారులు పట్టుకొనిరి. దీనిని దర్యాప్తు చేయుచున్నారు. నెల్లూరునకు 40 మైళ్ల దూరములో యీ గ్రామమున్నది. నెల్లూరు పెద్దబజారులో 2½ శేరు బియ్యము 0-11-3 అట్లి హులీకో అమ్మినందున స్పెషల్ సబ్ డివిజనల్ మాజిస్ట్రేటుగారు 100 రూ డిపెన్సు దాబ్సు క్రింద జరిమానా విధించిరి.

### కాజ చినకాకాని లిఫ్టు ఇరిగేషను ప్రాజెక్టు

పై ప్రాజెక్టు ప్రాంతపర్యవేక్షణ చేయవలసిన ఇంజనీర్‌గారు ప్రారంభించారు. దీని క్రింద 1258 ఎకరముల పొలం సాగు అవుతుంది.

## శ్రీ స్వామినాథన్ కేసు

రాజమహేంద్రవరము, ఆగస్టు 20: శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్; కె. అచ్యుత రామయ్యగార్లమీద తేబడిన క్రిమినలు కేసులో నిన్న తూర్పు గోదావరి జిల్లా శెషన్సు జడ్జీగారు నల్గురు ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించిరి. పట్టుకోట్టయిలో డిప్యూటీకలక్టరుగా పని చేయుచున్న శ్రీ సి. యల్. శాస్త్రిగారు వాజ్యాంశములమిచ్చుచు, తాము 1941, 1942 లో కొద్దిరూపములు రామచంద్రపురములో తహసీల్దారుగా పనిచేసితి మనియు, తమ కస్టడీకు ఫట్టుక్లామువచ్చి యిచ్చబడెననియు, రామచంద్రపురం బంగారము కేసు తమఫైలుకు ట్రాన్సఫర్ కాలేదనియు చెప్పిరి. సబుఇనస్పెక్టరు శ్రీ సి. చలపతిరావుగారి సాక్ష్యమిచ్చుచు ప్రాసిక్యూటింగు సబు ఇనస్పెక్టరు బిసాయిగారు రామచంద్రపురం బంగారము కేసులో కొంతగందరగోళము ఏర్పడుచున్నదని అనమానము పడిరనియు, వారి సలహాపైని జిల్లా మేజస్ట్రేటుపు జల్లాసూపరిండెంటుగారి ద్వారా ఉత్తరమును వ్రాసితమనియు తెల్పిరి. ప్రాసిక్యూటింగు సబు ఇనస్పెక్టరు బిసాయిగారిని, రామచంద్రపురం బంగారము కేసులో కంప్లెయిసెంటు అను శ్రీ నాసులకొండ బుచ్చిరాజుగారినికూడ ప్రాసిక్యూషన్ సాక్షులుగా విచారించిరి. (స్వ. వి.)

## డన్‌లప్ టైర్లు దాచినందుకు శిక్ష

కాకినాడ వర్తకునికి రు 300 జరిమానా

కాకినాడ, ఆగస్టు 19: డన్‌లప్ టైర్లు కొనుక్కుందామని ఒక ఆసామి అడిగితే కొట్లోలేవన్నారు. వెతుకుతే కనబడ్డాయి సిటీ సైకిల్ స్టోర్సు కొట్టుయజమాని కుమారుడు 14 ఏండ్లవాడు చేసినదేనని తేలింది. అక్రమనిల్వల అక్రమలాభాల నిషేధ ఆర్డినెన్సుక్రింద అతనిని నేరస్థుడుగా పరిగణించి అతడు మైనరయినందున అతనితండ్రిని రు 300 ల జరిమానా కట్టవలసినదిగా 15 వ తేదీన కాకినాడ అడిషనలు జిల్లామేజస్ట్రేటు ఖాన్‌సాహెబు జి. అబ్దుల్ సత్తార్‌గారు సిటీ సైకిల్ స్టోర్సు కేసులో ఉత్తరవు జారీచేసిరి. స్వ. వి.

## సందేహాలకు సమాధానాలు

బెల్గాం, ఆగస్టు 17: కాంగ్రెసువారు పెరోలుకోసం అధికారులను అర్థించవచ్చా, ప్రభుత్వంవారు ఏర్పాటుచేసిన ఆహారసంఘాలలో కాంగ్రెసువారు చేరవచ్చా, కాంగ్రెసువారు జెయిలు విముక్తులుగా ఉండవచ్చా అనే రీతిగా బెంగాలు వాస్తవ్యులైన కె. జి. గోఖేలుగారు (యం. యల్. ఏ) వేసిన ప్రశ్నలకు గాంధీగారు జవాబిచ్చినట్లుగా అనుకొంటున్న సమాధానాలను గురించి దర్యాప్తు చేయగా గాంధీగారు స్వయంగా ఏ సమాధానాలూ పంపలేదని ఇప్పుడు తెలియవచ్చింది. ఈ ప్రశ్నలకన్నిటికి ఒకటేవిధమయిన సమాధానాలు ఇచ్చుటకు వీలులేదనీ, వివిధ సందర్భాలలో వివిధ వ్యక్తులకు వివిధ రీతులుగా ఈ ప్రశ్నలకు సమాధానాలివ్వవలసి ఉంటుందనీ గాంధీజీ కార్యదర్శియైన ప్యారేలాలుగారు గోఖేలుగారికి తెలిపినట్లు తెలుస్తున్నది. ఒకవ్యక్తి విషయంలో సందర్భంగా కనిపించిన చర్యాక్రమం మరొక వ్యక్తివిషయంలో సందర్భంగా కనిపించకపోవచ్చు. కాబట్టి ఎవరికివారే విడివిడిగా తమ తమ అంతర్వాణి ఆదేశించేరీతిగా, తమకు పరిస్థితుల కనుగుణంగా ఈ విషయాలను నిర్ణయించు కోవలసి యుండుండని ప్యారేలాలుగారు గోఖేలుగారికి తెలిపినారు.

## 'వైస్రాయి కదలి రావాలి'

న్యూఢిల్లీ, ఆగస్టు 19: "గాంధీగారి వైస్రాయివ్రాసిన సమాధానం ప్రతిష్టంభన్నలో పెనగులాట ప్రారంభమైందన్నమాట. భారతదేశ స్వాతంత్ర్యాభిలాష దారి చెయ్యకవచ్చు" అని శ్రీ ఎం. ఎన్. రాయ్‌గారు ప్రకటన గావిస్తున్నారు.

"వీరకోర్కె తీర్చటంతో వీరు తాత్కాలిక ప్రభుత్వంలో చేరవచ్చు" వైస్రాయి తాత్కాలికంగా ప్రజాస్వామ్య పద్ధతి రాజ్యాంగాన్ని నిర్మించాలి కొత్తప్రభుత్వం వచ్చేదాకా వైస్రాయి, బ్రిటిషు ప్రభుత్వమే సర్వబాధ్యతలూ వహించాలి. ఇతర బాధ్యతలనుకూడా అతనెల్లా త్రోసివెయ్యగలడు. ఇండియాకు అకలంకమైన స్వరాజ్యం రావాలంటే భారతరాజ్యాంగం ప్రజాస్వామ్య సిద్ధాంతాలపై, ప్రజాస్వామ్య పద్ధతుల నిర్మించాలి. తాత్కాలిక ప్రభుత్వం వారు నియమించే కమిటీవారు ప్రజాస్వామ్యపద్ధతుల ననుసరించి రాజ్యాంగం రూపొందించి తయారుచేసి రాజ్యాంగసభవారికి సమర్పిస్తారు. వయోజన ఓటుపై ఆధారపడివుంటుంది. అప్పుడు ఆ రాయకుండను ఆసభవారు కొట్టివేయవచ్చు. అయితే గతానుభవంవల్ల ఈ ఇద్దరు నాయకులు కలిసివచ్చేట్లు లేదు. అందువల్ల వైస్రాయిముందు కదలిరావాలి.

## రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

గుంటూరు: గుంటూరు హోల్ పోస్టాఫీసులో పోస్టుపు క్రిక్రియేమను (నిశ్రాంతి) క్లబ్‌వారు 18 వ సాయంత్రం పోస్టుమాస్టర్ జనరలు షెప్పర్డుగారికి టీ విందొసంగిరి. ఈ సమయమున గుంటూరు పౌరుల తరపున శ్రీయుత పరిగి పానమంతరావుగారు వి. ఎ. ఉత్తరములు త్వరగా ప్రజలకందజేయుటకు "డెలివరి" ఆఫీసు అరండల్ పేటలో అవసరమనియు, తంతిసూటిగా మద్రాసుకుపోవు యేర్పాట్లు చేయాలనియు జెబవాడనుండి జల్లిన ఆలస్యమునని చెప్పారు. శ్రీ షెప్పర్డుగారు తాము యీవిషయములను శాంతముగా ఆలోచించి తగిన సహాయము పురజనులకు చేయుదుమని చెప్పారు.

వినుకొండ: శ్రీ కన్యకాపరమేశ్వరి గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవం 10 వ తేదీన జనుప్రదంగా జరిగింది శ్రీమతి కొల్లా కనకవల్లి తాయారమ్మగారు అధ్యక్షత వహించిరి. శ్రీ రాచపూడి వెంకటసుబ్బారావుగారు సభను ప్రారంభిస్తూ గ్రంథాలయ ప్రాశస్త్యమునగూర్చి ప్రసంగించిరి. పిమ్మట సభలో ప్రముఖులు కొల్లా కాశీవిశ్వనాథం, గోనుపుంట్ల అట్లూరయ్య, మాచర్ల పున్నయ్య, కపిలవాయి కాశీ రామారావు, గో. అంకారావు, కోట సుబ్బరావుగారలు మాట్లాడిరి. చివరకి సత్యనారాయణగారి వందన సమర్పణతో సభ ముగిసినది.

తెనాలి: స్థానిక హిందీ ప్రేమీమండలి ఆవరణలో 18 వ తేదీ సాయంత్రం జరిగిన సభలో శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన బాల బాలికలకు యోగ్యతాపత్రములను, హిందీ పుస్తకములను బహూకరించిరి. సభలో మహమ్మద్ ఇస్మాయిల్, నవకురుటి వెంకటాద్రి, అబ్బరాజు రామసుబ్బారావుగారలు హిందీ ఆవశ్యకతను గూర్చి మాట్లాడిరి. గుంటూరు, నెల్లూరు, అనంతపురం జిల్లాబోర్డు అధికార్లు హిందీకి స్థానము లేకుండాజేయుటను ఖండిస్తూ సభలో తీర్మానించిరి. చిట్టూరి లక్ష్మీనారాయణ, రామినేని నారాయణగారల అభివందనములతో సభ ముగిసినది.

బెజవాడ: రా. సా. ఆలపాటి కుటుంబరావు తదితరుల కొందరి తాలూకు పరుకు (సుమారు 20 వేల రూపాయలు) కృష్ణజిల్లా తూర్పుడగా, పరికి అనకట్టనిర్మాణమునుండి తోసుకవచ్చి బోర్లపడిపోయెను. అందలి జనం సురక్షితంగా వున్నారు.

దుర్గాపురములో భేతపూడి శరభయ్య, పుచ్చాకోటయ్యగారలు నిర్మించిన దేవస్థానంలో విద్వత్కవి సార్వభౌమ ప్రయోగ సంగీతేశ్వరశాస్త్రి 42రోజులు రామాయణ కాలక్షేపం చేసిరి వారిని గొప్పగా సన్మానించిరి.

హనుమాలపేటలో శంకరమఠంలో కృష్ణజయంతి వైభవంగా జరిగింది. శిష్టా చంద్రమౌళిగారు రాధాకృష్ణ భక్తిగూర్చి ప్రసంగించిరి. నిత్యానందస్వామి ఈ సప్తాహంలో నిత్యం పురాణం చెబుతున్నారు.

రాజమహేంద్రవరం: గవర్నమెంటు ఆర్ట్సు కాలేజి అసోసియేషన్ ప్రారంభోత్సవం 14 వ తేదీన రా॥ సా॥ సి. డి. యస్. చెట్టిగారు జరిపిరి. వి. సాంబమూర్తిగారు సభ కార్యక్షుత వహించిరి. టి. జగన్నాథరావు, నాగేశ్వరరావుగార్లు ఉపన్యసించిరి. 'కోడుకు చదువు' అను ఏకాంకనాటిక ప్రదర్శింపబడినది.

రాజమండ్రి జనరలు మర్చంట్సు ఎసోసియేషన్ సాధారణసంఘసభ 18 వ తేదీన తిరుపతిరాయ కాంగ్రెసు భవనములో శ్రీ తోట సత్యనారాయణగారి అధ్యక్షతన జరిగెను. కార్యదర్శి ఏ. కే. యస్. తిలకుగారు సంఘమువారి కింతవరకు చేసిన పనినివరించి మున్నటిదంచిరి. బ్లాకుమార్కెట్టును అరికట్టుటయే యీసంఘముయొక్క ఉద్దేశమనియు, బ్లాకుమార్కెట్టును నిర్మూలము చేయుటకు ప్రయత్నించెద మనియు శ్రీ తిలకుగారు నుడివిరి.

తిరుపతిరాయ కాంగ్రెసు భవనములో 18 వ తేదీన శ్రీ జూపూడి సుబ్బయ్యగారి అధ్యక్షతక్రింద జరిగిన సభలో దిరాజమండ్రి సిగరెట్టు అండ్ టీకీ డీలర్సు ఎసోసియేషన్ స్థాపింపబడినది. జూపూడి సుబ్బయ్యగారిని అధ్యక్షులుగను, తోట సత్యనారాయణగారిని ఉపాధ్యక్షులుగను, ఏ. కె. యస్. తిలకుగారిని కార్యదర్శిగను, ఆర్. వీరన్నగారిని సంయుక్త కార్యదర్శిగను, యస్. రాంసింగుగారిని కోశాధిపతిగను ఎన్నుకొనిరి.

### వార్సాలోని దేశభక్త సైన్యానికి ఆయుధాల నష్టము

వార్సాలో ఒక్కసారి వేలకు ఫిరంగి పేలుడుమన్న జేశభక్తులను పోలెండు పక్షములకు బ్రిటిషు విమానాలు పైనుంచి ఆయుధాలను క్రిందపడవేసినవి. వార్సానగరంలో పెద్దమంటలు జాజ్వల్యమానంగా మండుచున్నాయి. కొన్ని మైళ్ల వరకు ఆ మంటలు కన్పిస్తాయి. ఇటలీ రంగంలో ఉన్న బ్రిటిషువిమానాలు రాత్రిపూట 1750 మైళ్లు ప్రయాణించి ఆయుధాలు నష్టపోయి వచ్చాయి.

## బ్రిటను ఎగుమతులను వృద్ధిచేసికొనవలెను

### సర్ స్టాఫర్డు క్రిప్సు ఉద్బోధము

బెల్‌ఫాస్టు, ఆగస్టు 18: విమానోత్పత్తి శాఖమంత్రియగు సర్ స్టాఫర్డు క్రిప్సుగారు నేటిరాత్రి యిచ్చట ఉపన్యసించుచు యిట్లు చెప్పిరి: బ్రిటను ఆర్థిక స్థిరత్వము శాంతి కాము లగు ప్రపంచ ప్రజలందరి ప్రమేయముపై యున్నది. యుద్ధపూర్వ ఎగుమతి వ్యాపారము నంతటిని బ్రిటను మరల రాబట్టుకొని, త్వరలో ఈ వాణిజ్యమును 100కి 50 వంతులు హెచ్చించుకున్నగాని యుద్ధపూర్వ జీవితప్రమాణములను బ్రిటను నిలుపబెట్టుకొన జాలదు. యుద్ధపూర్వపు జీవితప్రమాణములను నిలుపబెట్టుకొనుటకును, ప్రపంచశాంతి కంతటికిని ఆధారభూతమగు మన అంతర్జాతీయస్థితిని బలపరుచుకొనుటకును, విద్య, ఆరోగ్యము గృహనిర్మాణము మున్నగు విషయములలో ప్రమాణములను వృద్ధిచేసికొనుటకును మన ఎగుమతులను హెచ్చించుకొనవలసి యున్నది. (రాయిటరు)

## కాంగ్రెసు-లీగు సమష్టి సభ

కలకత్తా, ఆగస్టు 19: గాంధి-జిన్నా ప్రయత్నములను బలపరచుటకుగాను, కాంగ్రెసు, లీగు యాజమాన్యమున శ్రద్ధానందపార్కులో, బెంగాలు ప్రధానమంత్రి, నెల్లిసిరుస్తు, కె. సి. నస్తు మొదలైనవారు నేడు సాయంకాలము సభ నేర్పాటుచేసిరి. ఇదే విధముగా రావ్పిండిలో అన్నిచోట్లా, కాంగ్రెసు, లీగు పక్షములు ప్రయత్నించెదరని వీ రాశించుచున్నారు. 9 గురు శాసనసభ్యులు మాత్రము విభజన ననుసరించి దేశర్వజ్ఞ, హిందూ ముస్లిము సఖ్యత ప్రయోజనము లేదని నిరసించుచున్నారు. (అ. ప్రె)


బల్గేరియా ప్రజలు శాంతికాములు

బలేరియా ప్రధాని ప్రకటన

లండన్, ఆగస్టు 18: బల్గేరియా పార్లమెంటు ప్రత్యేక సమావేశములో ప్రధాని బాగ్రియానోవు గావించిన ఈ క్రింది ఉపన్యాసమును నేటిరాత్రి బల్గేరియన్ రేడియో ప్రసారము గావించెను. "బల్గేరియా ప్రజలలో నధికసంఖ్యాకులు గొప్ప రాజ్యముల సంఘర్షణలో జోక్యము వలదిం చుకొనగోరియుండిరి. ఈ విషయము తాము సంపూర్ణముగా గ్రహించుచున్నారనియు, బల్గేరియాప్రజల శాంతికాముకత్వమునకు గల ఆటంకముల నన్నిటిని తొలగింపకృతనిశ్చయులై యున్నారనియు ప్రభుత్వము వారు యిందువలకముగా ప్రకటించుచున్నారు."

ప్రస్తుతసమయమున బల్గేరియా ఆర్థికముగా చాల దుస్థితిలో దున్నదనియు, ఈ సమయమున స్థితిగతులను చక్కబరుచుట దుర్ఘటమనియు బాగ్రియానోవ్ చెప్పెను. రాయిటర్.

నెరిశిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేదచికిత్స తెల్లనిరంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపునిచ్చును. గుణంకానిచో డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచెమైయుండిన రు. 2 మధ్యతరమైయుండిన రు. 3-8-0. పూర్తిగా యుండిన రు. 5/-

గమనింపు:—ఇది మెదడును, కంటికి, మంచి పోషణనిచ్చు ఔషధము.

SANKAT HARAN OUSHADHALAYA,
No. 81. P. O., KATRISARAI (GAYA)

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

"లివరైట్"

పిల్లల కడుపులో బల్లవాసిని



నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు చేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.



ఇండియన్ "స్టార్లో" వజ్రములు (రిజిష్టర్డు)

ఇంకా ఇతర వజ్రములుగూడ దొరకును.

| | | | |
|---|---|---|---|
| ¾ అండ్ 4 | పైన | 100 రాళ్లు | 45 0 0 |
| ½ అండ్ 3 | .. | 100 .. | 35 0 0 |
| 2½ అండ్ 3 | .. | 100 .. | 30 0 0 |
| 4 అండ్ 5 | .. | 100 .. | 25 0 0 |
| 6 అండ్ 7 | .. | 100 .. | 20 0 0 |
| 8-9 అండ్ 10 | .. | 100 .. | 18 0 0 |
| 11 to 20 | .. | 100 .. | 17 0 0 |

ఒకరాంపిలు ఆర్డరుచేసి నమూనా చిక్కించుకొనుడు

వివరములకు:— యస్. జె. సుబ్రమణ్యశెట్టి,

మరాబు, నగలువ్యాపారి, పెద్దబజారు, తిరుచినాపల్లి.



ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు, మచిలీపట్టణము.

1943 లో వ్యాపారము . . 54¼ లక్షలు
అమలులోనున్న వ్యాపారము 2¼ కోట్లు
ఆస్తులు . . . . 55 లక్షలు
ఎక్సెస్ రిజర్వు (రెన్యూయల్) 12%

తక్కువ ప్రీమియములకు. సత్వరము క్లెయిములు చెల్లించుటకు, లాభదాయకమైన ఏర్పాట్లకు, భారతదేశము సందంతటను ప్రసిద్ధిచెందిన భీమా కంపెనీ.

మధ్యమ ప్రాంత:
ఆంధ్ర ఇన్సూరెన్స్ బిల్డింగ్, తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు.

ప్రాంతీయ:
కలకత్తా, నాగపూర్, ఎర్నాకులము, అనంతపురం, బరంపురం.



క్రమముతప్పిన బహిష్టువల్ల బాధపడే యువతి

"ఆక్టిమన్" బిళ్లలు

తప్పకవాడవలెను.

ఏకారణమువల్ల బహిష్టు నిలిచిపోయినను, 24 గంటలలో ఈబిళ్లధం వక్రమపరచును. "ఆక్టిమన్" బిళ్లలు గత 30 ఏండ్ల అనుభవంగల డాక్టర్లందరిచే వాడబడుచున్నవి. రోజు: ఈబిళ్లలు గర్భవారణకాలములో వాడగూడదు. వాడిచే గర్భస్రావమువచ్చును. ఒకసీసా చాలును. (ఇంగ్లండులో తయారైనది) ఖరీదు పూ రిటైలుగాదు రు 7-8-0. పథకం పోతాదు రు 4-8 పి.పి. అదనపు చేరు.

ఆక్టిమన్-పోర్టి: అతి కఠినమైన కేసులలో బాగా గుణమిచ్చును. వెల రు. 10-8-0 పోస్టేజి ప్యాకింగు వేరు.

ఆక్టిమన్ పోర్టికాంపౌండు: ఏమందులకుగాని, ఏ చికిత్సలకుగాని లొంగని మొండిబిళ్లలకు దీనిని వాడవలెను. ఖరీదు రు 15 లు. (పోస్టేజి ప్యాకింగు వేరు).

జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

స్త్రీలకు గొప్ప సహాయకారి

ఆక్టిమన్

వెరోనా ట్రేడింగ్ కంపెనీ,
Davar House. Opp. Kitab Mahal
199, Hornby Road BOMBAY I.

## లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి పేర్లు వేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీపేర్ల కవరుసహా పంపుటకు రు. 1/12/- నవగ్రహ వశీకరణయంత్రము రు. 3-8-0 లు.
జ్యోతిష పేమాని సోమేశం శర్మ, కాకినాడ


డైమండ్ అద్దకం రంగులు

మీ ఇంటివద్దనే గుడ్డలకు 11 రకాలు పక్కారంగులలో అద్దకం వేసుకోవచ్చును. ప్రతిచోట దొరకును

అన్ని పట్టణాల్లో ఏజంట్లు కావాలి.

Diamond Soap Co., Bombay 4.

బహిష్టు ఏకారణమువలనైన నరే 4, 5 దినములలో నిలిచిపోయినచో "ఋతుప్రవర్తిని" వాడిన తప్పక 24 గంటలో గుణము కన్పించును. చెడుపుచేయదు. ఖరీదు రు 2/8. నంతాన నిరోధమునకు "వర్జిత" శాశ్వతము రు. 3-0-0 తాత్కాలికము రు. 1-8-0 తపాలాఖర్చు వేరే.
Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore, Calcutta.
Stockists: Appan & Co., Esplanade, Madras.

భీమహార్కు డైమండ్ పౌడర్
చెన్నపట్నం వజ్రములు
ఉన్నతమైన తయారింపు.
యస్ వెంకట్: చెన్ని రాధాకృష్ణన్ & కంపెనీ, పెద్దబజారు, తిరువివాపల్లి

రాజా స్నో

మెటిమలు, దేకులు దాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి మెత్తని కుదులను పెంచును.

జ్వరమునకు కార్బిస్ పెద్ద మిక్చర్ రేయిమాండ్



పో. బా. 3116 యుక్తైపెడి ఎదుట్ల బజారు, బొంబాయి. (ఆంధ్రపత్రికలు)
ట్యూబు 1-కి రు 1/- వంతున అన్నిస్టోర్లలో దొరకును.


## "చరిత్ర ననుసరించి సారస్వతం చదవండి"

### శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారి ఉపన్యాసం

మదరాసు, ఆగస్టు 18: గింజీ ఇంజనీరింగు కాలేజి ఆంధ్రసాహిత్య సమితి ప్రారంభోపన్యాసం నిన్న సాయంకాలం శ్రీ కోరాడ రామకృష్ణరావుగారు ఒసంగిరి. శ్రీ జంపని చంద్రశేఖరరావుగారు విద్యార్థులకు హితబోధనుచు కవిత్వంగూర్చి ఉపన్యసించిరి. దామర్ల వెంకటరావుగారు మరి కొందరు పెద్దలు సభకువిచ్చేసిరి. సమితి అధ్యక్షులు బి. నరసింహయ్యగారు అతిథులను ఎరుకపరచి, ఆంధ్రసాహిత్యంతో ఎక్కువ పరిచయం అవరమగాని కృషిచేయుట భాషాభివృద్ధికి పాటుబడుటకు మూడేళ్లనుండి తమ సమితి పాటుబడుచున్నదనియు "ఆంధ్రకేసరి" అను వ్రాతపత్రిక ప్రచురిస్తున్నామనియు చెప్పిరి.

కో॥ రామకృష్ణరావుగారు విద్యార్థుల తెలుగు సభలకు సాధారణంగా రానంత ఎక్కువమంది యీకాలేజి సభకు వచ్చినందుకు సంతసించుచు, ప్రస్తుత విద్యావిధానంలో మాతృభాషకు ద్వితీయస్థానం ఒసంగుటయే విద్యార్థులలో సాహిత్యాభిమానం తక్కువగుటకు కారణమనిరి. పేర్కొనియున్నటకాలు పరిచయిస్తే కవుల చరిత్రలతోపాటు మాతృభాషా గ్రంథములను గూడ విద్యార్థులు చదువుకొని తెలుగు భాష నేర్చుకోవాలనిరి. సాంఘిక రాజకీయార్థిక మతపరమయాలలో పాశ్చాత్య నాగరికతా లక్షణాలను సంగ్రహించి మన జాతీయాభివృద్ధికి సమన్వయించుకొనుచున్నట్లే సాహిత్య పఠన, భాషాబోధయందుగూడ సమన్వయించుకోవాలి. సాహిత్యం అనేది ఆంధ్రులజీవిత ప్రవాహ ప్రతిబింబ, అన్నమాట. ఆంధ్ర సాహిత్యం నన్నయ్య భారతంతర్జుమాతోనే ప్రారంభంకాలేదు నన్నయ్యకు పూర్వం తెలుగు శాసనాలున్నాయి. పద్యాలు కూడా వున్నాయి. జానపదోక్తులయందు సామ్రాజ్య మేలిన ఆంధ్రులు అక్షరజ్ఞానం లేకుండా ఏలేరాయని ఒక కవి వ్రాసియుండెను. కనుక మనభాష పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించాలి. మనకు తమిళ భాషకు గల సంబంధం తెలుసుకోవాలి. అందుకు ఆంధ్రచరిత్రకూడ చదవాలి. జాతీయ పునర్నిర్మాణానికి తోడ్పడకలసిన ఇంజనీరింగు విద్యార్థులు భాషా పునర్నిర్మాణానికిగూడ తోడ్పడవలెనని కోరుచున్నాను, అని ఉపన్యాసకులు చెప్పిరి.

జంపని చంద్రశేఖరరావుగారు కొందరు కవుల పద్యాలు చదివి కవుల హృదయాలే దనవారి గ్రంథాలలో ఎట్లు ప్రతిబింబిస్తున్నదో తెలియజేసిరి. నిజమయిన ఆంధ్రయువక రక్తం ప్రవహించే కవిత్వం రాయప్రోలు, విశ్వనాథ, శ్రీ శ్రీ గార్ల రచనలలో అనుపడ తుందనిరి. ఆంధ్రవిద్యార్థులు పటనకు తాదాత్మ్యక స్వభావపత్రికలనే చదువుచు, స్వభాషలోనే ఉత్తరాలు రాస్తు, ఆంధ్రకవుల గ్రంథాలు చదువుచు, రాసి అచ్చువేసి నష్టపోతున్న ఆంధ్ర మహాకవులకు తోడ్పడమని కోరిరి. మంచి వాగ్ధోరణి గల్గి, మధ్య మధ్య పద్యాలు చదువుచు, చంద్రశేఖర రావుగారు విద్యార్థులకు భాషయం దెక్కువ అభిలాష ఉత్సాహం కలుగునట్లుపన్యశించిరి.

తరువాత మల్లిఖార్జున రావుగారు (ఆల్ ఇండియా రేడియో విద్వాంసులు) అతి మనోహరముగ కొన్నిపాటలు పాడిరి. కార్యదర్శి వందనము ల్పించుటతో సభ ముగిసెను.

### శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి 79 వ జన్మదినోత్సవము

రాజమహేంద్రవరము, ఆగస్టు 17: కళాప్రపూర్ణ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి 79 వ జన్మదినోత్సవమును అక్టోబరు 7 వ తేదిని జరుపుటకును, అందుకు తగిన ఏర్పాటులు చేయుటకును నిన్న సాయంకాలము గౌతమీ గ్రంథాలయములో వైస్ మన్ శ్రీ సోమిన కామేశ్వరరావుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను పలుకుబడిగల సన్మాన సంఘ మొకటి ఏర్పాటు చేయబడినది. (స్వ. వి)

### రాష్ట్రేతర ఆంధ్ర విద్యాపరిషత్తు

పై సభ సి. పి. బేరార్ డివిజన్ శాఖను నాగపూర్‌లో ఇటీవల నెలకొల్పడమైనది. ఆంధ్రుల విద్య గ్రంథాలయముల విషయం ఇకపైన ఈ రాష్ట్రంలో ఈ శాఖ అధికార్లు చూస్తూవుంటారు. దీనికి ఉపాధ్యక్షులు శ్రీ భుజంగంగారు కార్యదర్శి ఎ జగన్నాథంగారు.

### తణుకులోగాధి-జిన్నా సమావేశ ప్రార్థన సభ బహిష్కరణ

తణుకు, ఆగస్టు 20: గాంధి జిన్నా సమావేశ ప్రార్థన సభను జరుపుటకు తాలుకా కాంగ్రెస్ సంఘములకు అనుమతి కావలెనని కృష్ణానంద తిలక్‌గారు కోరగా, జిల్లామేజస్ట్రేట్‌గారు నిరాకరించిరి.

## సంపాదకలేఖలు

### "ఆంధ్ర మహాసభ పరిస్థితులు"

సంపాదక మహాశయా,

తమరు ఆగస్టు పదునెనిమిదవ తేదీని "ఆంధ్ర మహాసభ పరిస్థితులు" అను శీర్షిక క్రింద వ్రాసిన సంపాదకీయ వ్యాసమును చదివితిని. నా ప్రకటనను తాము దాని కాధారపరచుకోడం తటస్థించింది. కాని నా ప్రకటనలో స్పష్టంగా కనుబరచిన ముఖ్యోద్దేశానికి తమ వ్యాసములో దోహదం చేయుడమో దానినిగురించి అభిప్రాయం చెప్పడమో జరుపక ఆంధ్రమహాసభ కార్యకర్తలమీద తమకు గల అనాదరణను మాత్రము వ్యక్తపరచితిరే యని చింతిలుచున్నాను. ఆంధ్రసంస్థలన్నింటికీ ఆంధ్ర మహాసభ ప్రతినిధి కావున ఆ సంస్థల సభ్యులు ఆంధ్రమహాసభసభ్యులు కావలెను అనునది నా లేఖలో కేంద్రీకృతయము. అది వ్యక్తపరచడంలో లోపం దేశానికి అంటగట్టే ప్రయత్నమూ లేదు. కార్యకర్త సభ్యులనుగాని స్థాయి సంఘ సభ్యులనుగాని తప్పు లెన్నడమునూ లేదు.

ఆంధ్ర మహాసభ కార్యకర్తలు వారొక గడువు పెట్టుకొన్నారు. ఆ గడువు దశరా వరకును కలదు. అతలోపల చక్కగా పనియగుట కయి నేను ప్రార్థనవ్రాస్తే తామాగడువువరకు ఆగక ఈలోపుగా కార్యకర్తలను హడావుడిగా విమర్శించడం నాకు న్యాయంగా తోచదు. ఏ సంస్థలో గూడ పెట్టుకొన్నగడువుసమీపించుటగా పని జరుగడం లోక సామాన్య విషయం. అట్టి దీక్షను పుక్కొల్పకుండా తమరు వట్టి విమర్శ వ్రాయడం అప్రస్తుత మనిపించున. హెచ్చు బాధ్యతలను తలకు జుట్టుకొన్నవారు నగైరాపదమాటతో నారంభించి "సంస్థను లోపరహితంగా చేసుకోలేనిది జనసామాన్యయొక్క కీర్తితో వ్రాటుకయి యెదురుచూచి ప్రయోజనంలేదు." అని వ్రాసిన మాటలు సమీపాద అభిమానమున్నవారు వ్రాయవగదని నా మనవి. నే చేసిన ప్రార్థన జనసామాన్యానికి చేసిందికాదు, ఆంధ్రసంస్థల నిర్వాహకులకు చేసింది ఆంధ్రమహాసభలోని ప్రస్తుత కార్యకర్తలు తమ బాధ్యత లెరుగలేదని పట్టి వ్యతిరేక విమర్శచేసి యెవ్వరికో ఇతరులకు స్థానమివ్వలం సబబని ఈటిపోటుమాటలు వ్రాయుటకంటే తమ కోర్కె నెరవేరడానికి ఆంధ్రసంస్థల నిర్వాహకులు లక్షులుగా సభ్యులను చేర్చి ఇప్పటి కార్యకర్తల్ని స్థానాపసంఘాన్ని మార్చవలసిందని తాము వ్రాసియుంటే సంస్థను గౌరవించినవారై యుందురు. అట్టి సందర్భంలో నేటి కార్యకర్త సభ్యులను స్థాయిసంఘ సభ్యులను తప్పక సంతోషించియుందురు. అది రాజమార్గంగా ఉండేది

లోపాలు దిద్దుకొందని తాము చేసిన హితవు మంచిదేకాని అదేపనిగా లోపాలెంచవలసుకొన్నవారికి యెంత సంపూర్ణ సంస్థలోనూ లోపాలు దొంకకపోవు అధ్యక్షులేమిదేసి యుండవలెనని తాము కడపటి వేళాలో వ్రాసితిరో అది వారు చేసియు లేరు లేరోని రాజకీయసంబంధాలు ఈయన కల్పిస్తున్నాడని ప్రకటించువారు తప్పక యుండియుందురు. ఇవి ఉదాహరణార్థం నివేదించుకొన్నాను. తమకు కొండంతగా తోచేసరుగా ఇంకొకరికి అంత దోషంగానూ తోచవచ్చును. సమాధానం పుపిట్లు ప్రభుత్వవారు అంగీకరించినారని వ్రాసి తరువాత నేమన్నుకోబాధికారియు అందుపైన అభిప్రాయం ప్రకటించిన సందర్భం చెప్పడంతో ఆ సమాధానం మాకు అందిందని తోచడానికి తాము అవకాశం పెట్టితిరి. అట్టి సమాధానం ఏదీ నిన్నటివరకూ నాకు అందలేదు. నేను నకలుకోరుతూ ఉత్తరం వ్రాయడంతో నిన్నటిపనమే నాకు దూప్లికేటు చేరినది. నాడు తమ పత్రికలోని ప్రకటన ఆధారంగానే మేము వ్రాసితిమి.

అగ్రహారులు ప్రభుత్వంతో సమాధానం విషయం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపడం తమ దృష్టిలో దోషమైనదా? పత్రికలలోని ప్రకటనలతో తృప్తిపడి మందుకు సాగ మందురా? అధికారిత్యాయిచ్చు ప్రత్యుత్తరం కోరకు ప్రయత్నించడం అందులో వచ్చిన పొరబాటును కనుగొనడం విమర్శింపదగినవే యగునా? ఇందులో అభిప్రాయభేదాలుప తా వున్నదని తామే యంగీకరింపగలరని నా విశ్వాసం.

గా॥ హరిసర్వోత్తమరావు,
ఆంధ్రమహాసభ, చెన్నపురి 23-8-44.

### కాళేశ్వర రావుగారి ఉపసంహారం

గుంటూరు, ఆగస్టు 21: అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెటు సభ్యత్వ పోటికి తమ దరఖాస్తును ఉపసంహరించుకున్నారు. కౌన్సిలును, అసెంబ్లీలోనూ వున్న ఆంధ్ర శాసన సభ్యులతో సంప్రతించక పోవడమే ఇందుకు కారణమని కాళేశ్వరరావుగారు తెలియుచున్నారు. సెనెటు సభ్యత్వానికి పోటి దేయదలచినవారు ఒక చోట సమావేశమై అభ్యర్థులను యెన్నుకోవడ, మందదని కొండి వెంకటప్పయ్యపంతులుగారు తెలుపుచున్నారు.

## '2630 బస్తాల ధాన్యం పంట నష్టము'

పశ్చిమ గోదావరిజిల్లా రైతు సంఘాధ్యక్షులు ఉద్దరాజు సూరపరాజుగారు యిటు వ్రాయుచున్నారు:—

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురంతాలూకా లింగపాలెం చెర గ్రామములో 22 స॥ పూర్వము బీదరైతులకు గ్రాంటు చేయబడిన యు. 262-39 సెంట్ల భూమికి నీటి వసతులు, కల్పించనందువ యింకవరకూ వర్ధనుగానే పడివున్నవి

రైతు సంఘాలు రైతులు ఆందోళనచేయుటవ్వాగా ఆ భూములకు బదులు పట్టలోదెమ కంపెనీ కొన్నవుడి శాసనచేయించుకోగల్గినారు. పై విషయములో నర్సాపురం యస్. డి. ఓ. సబ్ కలెక్టరుగారలు అధికోత్పత్తి ప్రాముఖ్యతను గుర్తించి సహకారముగా తోడ్పడినారు. కౌలుకను త్రవ్వుకొనేదానికి సబ్ కలెక్టరుగారు పర్మిషన్ యిచ్చారు. స్థానిక రైతుసంఘం ఆ గ్రామరైతులను సమీకరించి 8 రోజులలో (జూన్ నెలలోనే) 2 మైళ్ల 2 ఫ కాల్వను త్రవ్వను పూర్తిచేయించారు. సాధనకుగాను కంపెనీ కాల్వకండి పెంపకరీతూము పెట్టవలసివుంది యస్ డి ఓ. గారు జూన్ నెలలోనే తూము పెట్టకలసిన దని యిచ్చిన గ్యారంటి పుయింజనీయర్ పర్మిషను కొరకై పెట్టిపేట వ్రాసినట్లు తెలిసింది. సాగుబడి తగ్గుదల అవకాశచేత నేను స్వయముగా వెళ్లి యింజనీయర్‌గారితో మాట్లాడితిని. ఆయన వెంటనే ఆర్డరు పంపెదమని చెప్పియున్నారు.

గుంటూరుజిల్లాలో ఎఱువులకొఱత

తెనాలి, ఆగస్టు 10: శ్రీ నారా శ్రీనివాసరావుగారి ట్లు వ్రాస్తున్నారు: జిల్లాలో ఈనాడు ఎఱువు కరువు ఏర్పడింది జిల్లాలో 63 ఎక్స్‌పెల్లర్ మిల్లులున్నవి. వీటిలో సంవత్సరానికి 5 లక్షల బస్తాలు వేరుశెనగపిండి తయారవుతుంది. కైజాంనుండి కొనగోలుచేసిన 15 వేల టన్నుల పిండికంటె 7½ వేల టన్నులు ప్రభుత్వం ఇక్కడికి పంపిస్తే పరిస్థితి కొంత గట్టుబాటు అవుతుంది.

### వేద, శాస్త్ర పరీక్షలు

బెజవాడ, ఆగస్టు 21: శ్రీ కవుతా సూర్యనారాయణరావుగారిట్లు వ్రాస్తున్నారు:- శ్రీ తారణ సంవత్సర శరన్నవరాత్ర వేద శాస్త్ర పరీక్షలు ఈ భాద్రపద పూర్ణిమా శనివారం 2-9-44 మొదలు అమావాస్యా ఆదివారం 17-9-44 లో పలనే పూర్తి చేయబడును.

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలు మహానవమి పర్యంతం వేదార్థ భాష్య పరీక్షలు మాత్రమే జరుపబడును. గనుక విద్వాంసులు పరీక్షార్థము సకాలములో దయచేయు ప్రార్థితులు విజయదశమి ఉదయం మహాసభా సత్కారములు జరుపబడును.

### మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 23:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుపెల్లర్ గిడ్డంగులు) క్రొత్తరకం పెసినవన్ను రిటా అసిమెంటు 69-11-0 70-6-0 పేరు పెనగ మూడె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి చెక్కరకం 163-0-0 ఎక్సుపెల్లర్ పేల్చుటాక్సు రోనపా 167-0-0 168-0-0 పెం కాయమూడె 38 పౌనుగంధాన్ 1 కి 18-8-9 కొబ్బరి కాయలు (పిలోపు రకం) 1100 కి 130-0-0 150-0-0: రెండో రకం కొరడుచేరి 95-0-0. 105-0-0: అమడము (బిగ్ దిలెవరి) ఎక్సుపెల్లర్ పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంధి 1 వ రకం 195-0-0

చక్కెర: కాన్పూరు 47-5-6. 47 6 9 బంగారు, వెండి: పవరము 1 కి (చిల్లరధర) 52 6-0 పెట్టాబంగారు తులం 76 1-0 పీసువెండి తులము 100 కి (రెడి) 135 4-0 తులంవెండి 1 కి 1-6-0.

పేల్చుటాక్సు, ప్రత్యేకం.

### నూలు ధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 13-14-0. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 18-11-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 18-7-6. 80 నెం. బూడిదెరంగు (5 పౌ) 25-8-0. కొయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 13-15-0. 40 నెం. కామదేను (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కోవారి మొదటిరకం (5 పౌ) 18-7-6. 60 నెం కాన్పిన్ (5 పౌ) 18-7-6. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25-8-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 37-6-6.

### న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 22:

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు 21.50/21.51: డిసెంబరు 21 31/21-32 జనవరి 21 23 / 21-23 మార్చి 21 08 / 21-09 మే 20 86/20-86 జూలై 20-55/20 56 మిడ్లింగ్ హాలరు Unreceived

అక్టోబరు (గరిష్టధర) 21-62.
(కనిష్టధర) 21-49

### అక్టోబరు వాయిదా ధరలు

| | |
|---|---|
| నేటి ప్రారంభం పెం | 21.61 |
| నిన్న .. | 21.59 |
| నేటి ముగింపు పెం | 21.50 |
| నిన్న .. | 21.58 |


నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు

"విలైక్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు మంతనెరసినా సరే, అమూలాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా డాక్టర్లచే వాడబడి సిఫార్సుచేయబడినది. రంగువేయడం మానివెయ్యండి. నేటినుంచే విలైక్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కొంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, చైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందర

ఘనసారచందిని

ఎరుపు, పసిమి, తెలుపుగల రగడ, మూత్రపుమంట, శ్లీలసమస్యవ్యాధులకు వజ్రాయుధం. అనుపానమునకు చందినిఅత్తరు నహోల్టు రు 2-4. పోస్టేజి రు 0-10-0.

పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేద సమాజం. పెరిదేవి. నెల్లూరుజిల్లా.

బలం ఆరోగ్యం కలిగిన మాతృదేవతవుగమ్ము

మంచి ఆరోగ్యానికి మంచి పోషణ వుండాలి. మంచి పోషణకు ఎం. జి. బి. షార్క్ లివర్ ఆయిల్ వాడాలి.

SHARK LIVER OIL
MADRAS GOVERNMENT M.G.B. BRAND
COVERNMENT OIL FACTORY. CALICUT.

ఏజంట్లు:
(మదరాసు ప్రాంతము మరియు ప్రక్క సంస్థానములకు)
మెసర్సు ప్యారి అండ్ కంపెనీ, లిమిటెడ్, మదరాసు.

"మేము ఇండియాకు స్వాతంత్ర్యం కలుగజేస్తాము" అని జపానువారు ప్రచారం చేస్తుంటారు. వారిదేశంలోని ప్రజలకే ఎన్నడూ ఎట్టి స్వాతంత్ర్యము లేదు. అట్టివారు మనకు స్వాతంత్ర్యవాగ్దానం చేయడమేమిటి? ఇండియా ఆశయం స్వపరిపాలనము. యుద్ధానంతరము దీనిని బడయగలదు. జపాను నాయకులు యుద్ధాసక్తిగలవారు. ఆసియాలోని ఇతర దేశాలపై ప్రాబల్యం కలిగియుండాలనేగాని, వాటికి స్వతంత్రం కలుగ జేయడం తన ఉద్దేశంకాని దేశంయొక్క సహాయం ఇండియాకు వద్దు.

విజయము ద్వారా స్వాతంత్ర్యము

1019.TG

ఈ నాడు అతి క్షేమంగాను అత్యుత్సాహంగాను కూడిక చేసుకొనే విధం
ఇండియా ప్రభుత్వపు
బహుమతి పత్రాలు

బహుమతి పత్రాలు అత్యంతము క్షేమమైనవి. ఐనా, ఇవి కలిగియుండేవారు పెద్ద నగదు బహుమతులు గెలవడానికి అవకాశం ఉన్నది. నూరురూపాయిలతోనే 50,000 గెలుచుకోడానికి వీలున్నది. ఈ బహుమతి పత్రాలు జారీచేయబడుతూ ఉన్నంతకాలమూ సంవత్సరానికి రెండు సార్లు గెల్చుకోడానికి అవకాశం ఉన్నది. ఈ లోపున మీ పెట్టుబడి ధనమునకు విలువపోదు. 1949 జనవరి 15 నాడుగాని తర్వాతగాని మీ సొమ్ము మీకు వాపసు ఇవ్వబడును.

మీరు 10 రూపాయిల బాండుగాని, 100 రూపాయిల పత్రముగాని తీసుకొనవచ్చును. మీరు ఎన్ని పత్రాలయినా ఎంత విలువకైనా తీసుకోవచ్చును, పరిమితి లేదు. బహుమతులకోసం సంవత్సరమునకు రెండు పర్యాయములు పత్రాలకు చీట్లు తియ్యబడును. జనవరి 15, జూలై 15 తేదీలలో చీట్లు తీస్తారు. 1944 డిసెంబరు 17 లోపున కొనబడిన అన్ని పత్రాలున్ను, ఇటు తర్వాత 1945 జనవరి 15 నాడు తీయబోయే చీట్లలో కలుపబడును.

బహుమతులు

బహుమతి ధనము మీద రాబడిపన్నుగాని, సూపర్ టాక్స్‌గాని, అధిక లాభాల పన్నుగాని, కార్పొరేషను పన్నుగాని విధింపబడదు.

| | | |
|---|---|---|
| రూ. 100 ల పత్రముల లక్షవిభాగాల ప్రతి వరుసకు | | |
| రూ. 50,000 బహుమతి | 1 | రూ. 50,000 |
| రూ. 20,000 బహుమతులు | 2 | రూ. 40,000 |
| రూ. 5,000 బహుమతులు | 2 | రూ. 10,000 |
| ప్రతి అర్ధ సంవత్సరమునకు లక్షరూపాయిల ప్రతి వరుసలోని పత్రములకు మొత్తం బహుమతుల విలువ | | రూ. 1,00,000 |
| రూ. 10 ల పత్రముల లక్ష విభాగాల ప్రతి వరుసకు | | |
| రూ. 2,500 ల బహుమతి | 1 | రూ. 2,500 |
| రూ. 1,250 ల బహుమతులు | 2 | రూ. 2,500 |
| రూ. 500 ల బహుమతులు | 5 | రూ. 2,500 |
| రూ. 250 ల బహుమతులు | 10 | రూ. 2,500 |
| ప్రతి అర్ధ సంవత్సరమునకు లక్షరూపాయిల ప్రతి వరుసలోని పత్రములకు మొత్తం బహుమతుల విలువ | | రూ. 10,000 |

దొరికే స్థలములు:— రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాయొక్క ఏ ఇండియన్ ఆఫీసులో అయినను, ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో నయినను, బ్రిటిష్ ఇండియాలోని గవర్నమెంట్ ట్రెజరీలోనయినను, ఇండియా ప్రభుత్వం వారి ట్రెజరీవ్యాపారం చేస్తున్న ఇండియన్ సంస్థానాలలోను ఈ బహుమతి పత్రాలు కొనవచ్చును.

చీట్లు తీసిన తేది తర్వాత ఆగస్టు 15, లేక ఫిబ్రవరి 15 తేదీలలోగాని అటు తర్వాతగాని, పైన తెల్పిన ఏ స్థలంలోగాని నన్ ట్రెజరీలలోగాని బహుమతి మొత్తాలు చెల్లింపబడును. 1949 జనవరి 15 వరకు చీట్లు తీయబడే అన్ని సార్లకున్ను బహుమతులకు యోగ్యత ప్రతి బాండుకున్ను ఉండును. 10 రూపాయిల చిరి గతియొక్క బహుమతి మొత్తం నగదు రూపంగా యిస్తారు. 100 రూపాయిల చిరగతియొక్క బహుమతి మొత్తం సగం నగదుగాను, మిగతది ప్రభుత్వ బుణాలరూపంగాను యిస్తారు. చీట్లు తీసిన తేది తర్వాత ఆగస్టు 15, ఫిబ్రవరి 15 తేదీలలోపల, ఇండియా గెజిటులోను పత్రికలలోను గెలిచిన నంబర్లు ప్రకటింపబడును.

ఇండియా ప్రభుత్వ ఆర్థిక శాఖవారి ప్రకటన

AAA 964.TG


Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St, Madras.